హైదరాబాద్ వార్త



మనవడితో రేవంత్‌రెడ్డి



# మెస్సీ సిఎం మ్యాచ్ అదరహో





**ఉప్పల్, డిసెంబరు 13 ప్రభాతవార్త :**
ఉప్పల్ స్టేడియంలో అర్జెంటీనా క్రీడాకారుడు లియోనల్ మెస్సీ గోట్ టూర్ ఆఫ్ ఇండియా విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా జరిగిన ఫుట్‌బాల్ మ్యాచ్‌కు కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్‌గాంధీతో పాటు, సిఎం రేవంత్‌రెడ్డి, పలువురు మంత్రులు, ఇతర ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మెస్సీ, తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి జట్ల మధ్య ఫ్రెండ్లీ మ్యాచ్ జరిగింది. సింగరేణి ఆర్ అర్ టీమ్ తరపున మైదానంలోకి దిగిన సిఎం రేవంత్‌రెడ్డి మొదట గోల్ కొట్టారు. మెస్సీ రెండో గోల్ రాబట్టారు. మ్యాచ్ ప్రారంభానికి ముందు ఇరు జట్లతో కలిసి మెస్సీ, సిఎం రేవంత్‌రెడ్డి ఫోటోలు దిగారు. గ్యాలరీలో ఉన్న అభిమానులకు మెస్సీ ఫుట్‌బాల్ కిక్ చేసి అలరించారు. రాహుల్‌గాంధీతోపాటు, ప్రియాంకగాంధీ కుమారుడు, కుమార్తెఫుట్ బాల్ మ్యాచ్ వీక్షించారు. సిఎం రేవంత్‌రెడ్డి మెస్సీ మెస్సీ అంటూ నినాదాలుచేశారు. సిఎం తోపాటు, భార్య్య, కుమార్తె, అల్లుడు, హాజరయ్యారు. మెస్సీతో సిఎం మనువడు ఫొటోలు తీయించారు. మ్యాచ్ ముగిసిన తర్వాత సిఎం రేవంత్‌రెడ్డి సైతం ఫుట్‌బాల్‌పై మెస్సీ సంతకం తీసుకున్నారు. చిన్నారులతో మెస్సీ కొంతసేపు ఫుట్‌బాల్ మ్యాచ్ ఆడి ఆలరించారు. స్టేడియం చుట్టూ తిరిగి ప్రేక్షకులకు అభివాదం చేశారు.

**భారీగా తరలివచ్చిన అభిమానులు...**

ఉప్పల్‌లో మెస్సీ ఫుట్‌బాల్ మ్యాచ్ వీక్షించేందుకు వివిధ ప్రాంతాల నుంచి భారీగా ప్రేక్షకులు తరలివచ్చారు. సాయంత్రం 4 గంటల నుంచే ప్రేక్షకులను స్టేడియంలోకి అనుమతించారు. ఉప్పల్‌లోని అన్ని ప్రధాన గేట్ల వద్ద మూడంచెల భద్రత ఏర్పాటుచేశారు. రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డితోపాటు, పలువురు పోలీస్ ఉన్నతాధికారులు స్టేడియం వద్ద సాయంత్రం నుంచే భద్రతా ఏర్పాట్లు పరిశీలించారు. కోల్‌కత్తాలో జరిగిన సంఘటనలను దృష్టిలో ఉంచుకుని స్టేడియం వద్ద భద్రత మరింత పటిష్టం చేశారు. ప్రధాన గేట్ల నుంచి కేవలం విఐపిలను మాత్రమే అనుమతించారు. స్టేడియంలో సౌకర్యాలు లేకపోవడంతో ప్రేక్షకులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

**ప్రత్యేక ఆకర్షణగా లేజర్ షో...**

మెస్సీ ఫుట్‌బాల్ మ్యాచ్ సందర్భంగా ఉప్పల్ స్టేడియంలో లేజర్ ప్రత్యేక అకర్షణగా నిలిచింది. మ్యాచ్ ప్రారంభానికి ముందు సంగీత కచేరీ నిర్వహించారు. తెలంగాణ గీతాలతో అకట్టుకున్నారు. స్టేడియంలో సిఎం రేవంత్ రెడ్డి, మెస్సీ గోల్ చేసిన సమయంలో రంగు రంగుల విద్యుత్‌దీపాలతో స్టేడియం వెలుతురుతో నిండిపోయింది.



మెస్సీ, మెస్సీ నినాదాలతో ప్రేక్షకులు నినాదాలు చేశారు. రాత్రి 9 గంటలకు మ్యాచ్ ముగిసిన వెంటనే ప్రేక్షకులు ఒక్కసారిగా బయటకు రావడంతో ప్రధాన రహదారులు ట్రాఫిక్‌తో నిండిపోయాయి. పలువురు విఐపిలు కూడా ట్రాఫిక్‌లో ఇక్కట్లు పడ్డారు.

**ఇష్టారాజ్యంగా వెండర్ పాసులు...**

ఉప్పల్ స్టేడియంలో మెస్సీ మ్యాచ్ సందర్భంగా మీడియాతోపాటు, పలువురికి నిర్వాహకులు వెండర్ పాసులు ఇచ్చి లోపలికి పంపించారు. మీడియాకు సైతం పాసులు ఇవ్వకపోవడంతో గేటు బయటే ఉండిపోయారు. నిర్వాహకులు సక్రమంగా ఏర్పాట్లు చేయకపోవడపై పలువురు తీవ్రంగా మండిపడ్డారు. స్టేడియంలో బాత్‌రూమ్‌లు, ఇతర సౌకర్యాలు కూడా సరిగ్గా లేకపోవడంతో అవస్థలు పడ్డారు.

## న్యూఇయర్ వేడుకలపై పోలీసుల ఆంక్షలు

**హైదరాబాద్, డిసెంబరు 13 ప్రభాతవార్త**

న్యూఇయర్ వేడుకల సందర్భంగా హైదరాబాద్ పోలీసులు కీలక మార్గదర్శకాలు జారీ చేశారు. డిసెంబర్ 31 అర్ధరాత్రి నుంచి జనవరి 1 వరకు జరిగే వేడుకలపై ఆంక్షలు విధించారు. వేడుకల కోసం త్రీ స్టార్ హోటళ్లు, క్లబ్బులు, పబ్లు ముందుగానే అనుమతి తీసుకోవలని పోలీసులు తెలిపారు. వేడుకల నిర్వహణలో సీసీ కెమెరాలు, భద్రతా సిబ్బంది, ట్రాఫిక్ నియంత్రణ తప్పనిసరి అని వెల్లడించారు. పోలీసులు ప్రకటన ప్రకారం.. రాత్రి 10 గంటల తర్వాత అవుట్‌డోర్ సౌండ్ సిస్టమ్స్‌కు అనుమతి లేదు. ఇండోర్ కార్యక్రమాలు మాత్రమే రాత్రి 1 గంట వరకు నిర్వహించవచ్చు. మైనర్లకు ప్రవేశం నిషేధము. డ్రగ్స్, అశ్లీల కార్యక్రమాలు, ఫైర్‌వర్క్స్‌కు పూర్తిగా నిషేధం విధిస్తున్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు. న్యూ ఇయర్ వేడుకలు సురక్షితంగా, క్రమ బద్ధంగా జరగాలి.. నిర్వాహకులు, ప్రజలు పోలీసులకు పూర్తిగా సహకారించాలని పేర్కొన్నారు.

### పక్కింటి వారిని తిట్టాడని నేలకేసి కొట్టి
## పదేళ్ల బాలుడిపై సవతి తండ్రి కర్కశం

**చాంద్రాయణగుట్ట, డిసెంబరు 13 ప్రభాతవార్త :** చాంద్రాయణగుట్టలో దారుణం చోటుచేసుకున్నది. పక్కింటివారిని తిట్టాడనే కోపంతో పదేండ్ల బాలుడిని సవతి తండ్రి నేలకేసి కొట్టాడు. దీంతో తీవ్రంగా గాయపడిన బాలుడు చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఆలస్యంగా వెలుగు చూసిన ఈ ఘటన చంద్రాయణగుట్ట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. సిఐ ఆర్.గోపి కథనం ప్రకారం.. చాంద్రాయణగుట్ట ఘాజి మిల్లత్ కాలనీకి చెందిన నఫీస్ బేగంకు మొదటి భర్తతో కుమార్తె(15), కొడుకు షేక్ అజ్మత్ అజ్‌హర్(10) సంతానం ఉన్నారు. అయితే మాసబ్ ట్యాంక్ ప్రాంతానికి చెందిన ఆటో డ్రైవర్ షేక్ ఇమ్రాన్‌ను ఆమె రెండో వివాహం చేసుకున్నది. కాగా, అజ్‌హర్ ఈ నెల 7న పక్కింటి వారితో గొడవపడ్డాడు. బాధితులు మీ అబ్బాయి బూతులు తిట్టాడని సవతి తండ్రికి చెప్పారు. దీంతో గ్రహించిన ఇమ్రాన్.. అజ్‌హర్‌ను చెంపదెబ్బలు కొట్టాడు. అంతటితో ఆగకుండా అతడిని అమాంతం లేపి రోడ్డుకేసి కొట్టాడు. తలకు తీవ్రంగా గాయమవడంతో చెవుల నుంచి రక్తం వచ్చింది. దీంతో అతడిని ఒవైసీ దవాఖానకు తరలించారు. అక్కడి నుంచి గాంధీ హాస్పిటల్‌కు తరలించారు. పరిస్థితి విషమించడంతో శుక్రవారం అజహర్ మృతిచెందాడు. దీంతో కేసు నమోదుచేసి పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. పరారీలో ఉన్న నిందితుడి కోసం గాలిస్తున్నారు.

## నవవధువు ఆత్మహత్య...

**కెపిహెచ్‌బి కాలనీ, డిసెంబరు 13, ప్రభాతవార్త :** నవవధువు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం కూకట్‌పల్లిలోని ముసాపేట్ అంజయ్యనగర్‌కి చెందిన యశ్వంత్‌తో కూకట్‌పల్లి ప్రాంతానికి చెందిన మృతురాలు చందన జ్యోతి(21)తో వివా హం జరిగింది. అయితే వివాహం జరిగినప్పటి నుండి భర్త యశ్వంత్ చందన జ్యోతితో సభ్యతగా లేకుండా ఉంటున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ విషయంలో తరచూ భార్యాభర్తల మధ్య గొడవ జరుగుతున్నట్లు వారు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో శుక్రవారం రాత్రి భార్యాభర్తల మధ్య వాగ్వాదం జరిగినట్లు కుటుంబ సభ్యులు తెలియజేశారు. ఈ విషయంలో మానసిక వేదన గురైన చందన జ్యోతి శుక్రవారం అర్ధరాత్రి ఉరివేసుకొని ఆత్మహత్య పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు కూకట్‌పల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## సెల్‌ఫోన్ కావాలంటూ వచ్చి.. మెడపై బ్లేడు పెట్టి దోపిడీ - బంజారాహిల్స్‌లో సంఘటన

**జూబ్లీహిల్స్, డిసెంబరు 13, ప్రభాతవార్త :** తల్లికి ఫోన్ చేయాలంటూ సెల్‌ఫోన్ అడిగి మెడపై బ్లేడు పెట్టి దోపిడికి పాల్పడిన సంఘటన బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకొంది. బంజారాహిల్స్ పోలీసుల కథనం ప్రకారం.. బంజారాహిల్స్ రోడ్ నంబరు 11లో పశ్చిమ బంగకు చెందిన ఖబీర్‌షేక్(23) నివసిస్తూ కార్మికుడిగా పనిచేస్తున్నాడు. జహీరానగర్‌లోని ఒక కిరాణ దుకాణం వద్దకు వెళ్లిన అతని వద్దకు గుర్తుతెలియని వ్యక్తి వచ్చి తన తల్లికి ఫోన్ చేసుకోవాలని, సెల్‌ఫోన్ కావాలంటూ అడిగాడు. దీంతో ఖబీర్‌షేక్ తన సెల్‌ఫోన్‌ను ఇవ్వగా తిరిగి ఇవ్వని అగంతకుడు మెడపై బ్లేబు పెట్టి చంపేస్తానంటూ బెదిరించాడు. తాను చెప్పినట్లు వినాలని చెప్పి సమీపంలో ఉన్న గౌరిశంకర్ వైన్స్‌కు తీసుకెళ్లి అక్కడ సెల్‌ఫోన్‌లోని ఫోన్ పే పిన్ తీసుకొని ద్వారా మద్యం కొనుగోలు చేశాడు. సెల్‌ఫోన్‌లోని డబ్బులను తన నంబరుకు ఫోన్ పే చేసుకోవడమే కాకుండా, అతని వద్ద ఉన్న డబ్బులను బెదిరించి తీసుకొని అక్కడి నుంచి పారిపోయాడు. అగంతకుడి ఫోన్ పే వివరాల ద్వారా దారపల్లి శ్రీనికేతన్‌గా గుర్తించి ఖబీర్ షేక్ బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దారపల్లి శ్రీనికేతన్‌ను శనివారం అరెస్ట్ చేసినట్లు బంజారాహిల్స్ పోలీసులు తెలిపారు. కాగా అరెస్ట్ అయిన దారపల్లి శ్రీనికేతన్ ఉస్మానియా యూనివర్సిటీలో ఆఫీస్ సబార్డినేట్‌గా పనిచేస్తున్నాడని, బంజారాహిల్స్ రోడ్ నంబరు 4లోని గాంధీపుర బస్తీలో నివసిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.

## కోకాపేట్‌లో వైభవంగా శ్రీరాధా గోవింద రథయాత్ర

### పాల్గొన్న వేలాది మంది భక్తజనం

**నార్సింగి, డిసెంబరు 13 ప్రభాతవార్త :** రంగారెడ్డి జిల్లా గండిపేట మండలంలోని కోకాపేట్ శనివారం "శ్రీరాధా గోవింద" గానామృతంతో తడిసిముదయింది. హరేకృష్ణ హరేరామ మూవ్‌మెంట్ ప్రతినిధుల ఆధ్వరంలో కొనసాగిన 4వ వార్షిక రాధాగోవింద రథయాత్ర కోకాపేట పుర వీధులలో అంగరంగ వైభవంగా కొనసాగింది. దారి పొడువునా వేలాది మంది భక్తజనం రాధాకృష్ణ నామామృతంను ఆలపిస్తూ, కృష్ణభక్తిలో మునిగితేలుతూ డోలక్‌ల శబ్దానికి అనుగుణంగా అడుగులు వేస్తూ తన్మయత్వంతో ఆడిపాడారు. రథంపై అత్యంత సుందరంగా అలంకరించబడ్డ శ్రీరాధా గోవిందుల విగ్రహాలను ఉంచి భక్తి,శ్రద్ధలతో రథాన్ని ముందుకు లాగారు. ఈ సందర్భంగా దారి పొడువున భక్తులు చేసిన సంకృర్తనలు, భజనలు చూపరులను కట్టిపడేశాయి. పలువురు సాధారణ ప్రజలుసైతం ఈ రథయాత్రలో పాల్గొని తమను తాము మైమరిచిపోయారు. శ్రీకృష్ణ గోసేవా మండలం నుంచి గండిపేట మేయిన్ రోడ్డు వైజంక్షన్ నుంచి కోకాపేట ఎక్స్ రోడ్డు, అల్లు స్టూడియోస్, 7.హిల్స్ గేటెడ్ కమ్యూనిటీ, రాజపుష్ప ఆత్రియా, గోల్డెన్ మైల్ రోడ్డు మీదుగా హరేకృష్ణ హెరిటేజ్ టవర్ ప్రాజెక్టు వరకు రథయాత్ర కొనసాగింది. ప్రత్యేక పూజా, అర్చనల కోసం ఏర్పాటు చేసిన ఆధ్యాత్మిక స్టాళ్ల వద్ద భక్తులు కిటకటలాడారు. హరేకృష్ణ మూవ్‌మెంట్ హైదరాబాద్ ప్రాంతీయ అధ్యక్షులు సత్యగౌర చంద్రదాస ప్రభూజీ అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలలో తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ నగేష్ భీమపాక ముఖ్య అతిథులుగా విచ్చేసి రాధాకృష్ణులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకలలో హరిదాసులు, భక్తజనులు ఆధ్మాతిక, వేదసాహిత్య పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిన్నారులు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సమాజంలో శాంతి, ఐక్యత, ఆధ్మాత్మికతలపై అవగాహన పెంచేందుకు రథయాత్ర ఉపయోగపడుతుందని హరేకృష్ణ మూవ్‌మెంట్ మరోమారు నిరూపించింది. ఈ కార్యక్రమంలో వేలాది మంది భక్తజనులు పాల్గొన్నారు.



రథయాత్రలో పాల్గొన్న వందలాది మంది భక్తులు

## పాతబస్తీలో పర్యటించిన కవిత

**చార్మినార్, డిసెంబరు 13 ప్రభాతవార్త :**

జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా శనివారం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బహదూర్‌పుర నియోజకవర్గం పరిధిలోని ఎస్‌పినగర్, హైడ్రా కూల్చి వేసిన బస్తీలు, చాంద్రాయణగుట్ట నియోజకవర్గం పరిధిలోని కందికల్ బోయిగూడ, వరద బాధిత బస్తీలు, బీసీ బాలుర బాలికల వసతి గృహంతో పాటు పలు ప్రాంతాలను సందర్శించారు. కందికల్ బోయిగూడలో గంగపుత్ర మహిళలను కలిసి ఆమె సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బహదూర్‌పుర, చాంద్రాయణగుట్ట నియోజకవర్గాలకు చెందిన జాగృతి ప్రతినిధులు పాల్గొన్నారు.



బోయిగూడలో గంగపుత్ర మహిళలతో మాట్లాడుతున్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కె.కవిత

# కాలుష్యాన్ని చిమ్ముతున్న పరిశ్రమలు

### శివారు ప్రాంతాలలో పరిశ్రమల ఇష్టారాజ్యం.. పట్టించుకోని పీసీబీ అధికారులు.. అనారోగ్యం పాలవుతున్న స్థానికులు

**హైదరాబాద్, డిసెంబరు 13 ప్రభాతవార్త :**

దేశాభివృద్ధిలో భాగం పంచుకునే పరిశ్రమలు యజమానులు, అధికారుల నిర్లక్ష్యం కారణంగా కాలుష్యానికి కాసారాలుగా మారుతున్నాయి. ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించాల్సిన పరిశ్రమలు స్వప్రయోజనాల కోసం వాతావరణ కాలుష్యకారకాలుగా మారుతున్నాయి. ముఖ్యంగా హైదరాబాద్ శివారు ప్రాంతాలు ఇక్కడి పరిశ్రమల కారణంగా పరిసర ప్రాంతాలు పర్యావరణపరంగా నష్టాన్ని చవిచూస్తున్నాయి. ఇక్కడి పరిశ్రమల కారణంగా స్థానికంగా నివసించే వారు తీవ్ర అనారోగ్యం పాలవుతున్నారు. నానాటికి రోగాలబారిన పడుతున్న వారి సంఖ్య పెరుగుతోంది. పరిశ్రమల నుంచి విడుదలయ్యే వ్యర్థాల కారణంగా సమీపంలోని నీరు, గాలి, భూమి కాలుష్యమయమవుతున్నాయి. పరిశ్రమల పరిసరాల్లో నివాసం ఉండే ప్రజల నుంచి అనేక ఫిర్యాదులు అందుతున్నప్పటికి పీసీబీ (కాలుష్య నియంత్రణ మండలి) వారు పెద్దగా పట్టించుకున్నట్లు కనిపించడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. అధికారులకు అందే మూటలు తప్ప మా ఆరోగ్యంపై వారికి ఎలాంటి శ్రద్ధ లేదని గట్టిగానే విమర్శిస్తున్నారు.

**అనారోగ్యం పాలవుతున్న ప్రజలు...**

ఉప్పల్ సమీపంలోని నాచారం, చర్లపల్లి, మల్లాపూర్‌లతోపాటు పటాన్‌చేరు, సనత్‌నగర్, కాజీపూర్, కిష్టాయిపల్లి, బాచుపల్లి, అమీన్‌పూర్, రామచంద్రపురం, నిజాంపేట్‌లాంటి ప్రాంతాల్లో ఉన్న పరిశ్రములు కాలుష్యకారకాలవుతున్నాయి. ఆయా ప్రాంతాల్లో పెద్దసంఖ్యలో పరిశ్రములు ఉన్నాయి. ఇందులోనే అనేక రెడ్ కేటగిరి పరిశ్రమలు కూడా ఉండడం గమనార్హం. వీటిని సెంట్రల్ కంట్రోల్ బోర్డు స్వయంగానే గుర్తించింది. వీటికి సమీపంలోనే ఉన్న చెరువులలో ద్రావణాలు, రసాయన అవశేషాలు, లోహాలు అధిక మోతాదులో ఉన్నట్లు గుర్తించారు. ముఖ్యంగా సుల్తాన్‌పూర్, నక్కవాగు, అమీన్‌పూర్ తదితర చెరువులలోకి ఇక్కడి పరిశ్రమల నుంచి రాత్రిపూట పారిశ్రామిక వ్యర్థాలను వదులుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. దీంతో స్థానికులు అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నట్లు చెబుతున్నారు. ఊపిరి పీల్చుకోలేనంతగా ఘాటైన వాసనలు వస్తున్నాయంటున్నారు. ఇక్కడి పరిశ్రమల కారణంగా విడుదలయ్యే వ్యర్థాల ప్రభావంతో చెరువులలో ఉండే జల చరాలు మృత్యువాతపడుతున్నట్లు చెబుతున్నారు. నగరానికి చేరువలో ఉన్న పరిశ్రమల్లో కాలుష్యాన్ని తగ్గించడం, పచ్చదనంతో కూడి మెరుగైన వాతావరణాన్ని ఏర్పాటు చేయడం కోసం అప్పట్లో అధికారులు అంచనాలు వేసినప్పటికి అవి కార్యరూపం దాల్చ లేదని స్థానికులు చెబుతున్నారు. పరిశ్రమలకు చేరువలో ఉన్న ప్రాంతాలలో పీఎం 2.5, పీఎం 10 సల్ఫర్‌యయాక్సైడ్, నైట్రోజన్ ఆక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్‌లాంటి లోహాలు ఉన్నట్లు గుర్తించిన అధికారులు పరిశ్రమలపై చర్యలు మాత్రం తీసుకోవడం లేదు. కాలుష్య వ్యర్థాలను సక్రమ పద్ధతిలో ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లకు పరిశ్రమలు తరలించాల్సి ఉంటుంది. పరిశ్రమలు ఇందుకు విరుద్ధంగా చెరువులు, వరద కాలువలతో పాటు కొన్నిసార్లు ట్యాంకర్‌ల ద్వారా మూసినదిలో పారబోస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇలాంటి వ్యర్థాల కారణంగా స్థానికులు శ్వాసకోశ, చర్మ సంబంధిత సమస్యలను ఎదుర్కొంటున్నారు. పరిశ్రమల నుంచి వెలువడుతున్న వీపరీతమైన కాలుష్యం గాలిలో కూడా కలుస్తున్నాయి. అంతే కాకుండా కాలుష్యాన్ని చిమ్ముతున్న వాహనాలు, భవన, పరిశ్రమల నిర్మాణ వ్యర్థాలు గాలిలో ధూళికణాలు పెరిగిపోవడానికి కారణమవుతున్నాయి. నాచారం పారిశ్రామిక ప్రాంతంలో కాలుష్యాన్ని తగ్గించడం, పచ్చదనం పెంపొందించడం, పర్యావరణ పరిరక్షణకు చర్యలు తీసుకుంటామని అప్పట్లో అధికారులు స్థానికులకు హామీ ఇచ్చారని, కాని ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని స్థానికులు చెబుతున్నారు.

**కాలుష్యాన్ని నివారించని అధికారులు...**

కాలుష్యానికి కారణమవుతున్న పరిశ్రమలపై చర్యలు తీసుకోవాల్సి పీసీబీ అధికారులు మిన్నకుండిపోతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. పరిశ్రమల పరిసర ప్రాంతాల ప్రజలు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని చెబుతున్నారు. నాచారం, బాచుపల్లి, బాలానగర్, జీడిమెట్ల, పటన్‌చెరు, పాశమైలారంలాంటి ప్రాంతాలలో ఉన్న పరిశ్రమల యజమానులు విచ్చలవిడిగా కాలుష్య వ్యర్థాలను ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండానే పరిశ్రమల ఆరు బయట పారబోస్తున్నారని చెబుతున్నారు.

స్థానికులు అనారోగ్యం పాలవుతున్నా అధికారులు పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అడపాదడపా తనిఖీలు జరుపుతున్నప్పటికి మామూళ్ల మాయలో పడి చర్యలు మాత్రం తీసు కోవడం లేదని ఇక్కడి ప్రజలు ఆరోపిస్తున్నారు.









దుండిగల్ ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో కంబైండ్ గ్రాడ్యుయేషన్ పెరేడ్‌లో పాల్గొన్న శిక్షణ పొందిన సిబ్బంది



ఇందిరమ్మ క్యాంటీన్‌ల ఏర్పాటు కోసం మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతి పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్

## కంటోన్మెంట్‌లో ఇందిరమ్మ బ్రేక్ ఫాస్ట్ నెలకొల్పేందుకు చర్యలు : ఎమ్మెల్యే శ్రీగణేష్

**కంటోన్మెంట్, డిసెంబరు 13 ప్రభాతవార్త:** జిహెచ్ఎంసి గ్రేటర్ పరిధిలో భాగంగానే కంటోన్మెంట్ నియోజకవర్గం లో ఇందిరమ్మ(అన్నపూర్ణ) బ్రేక్ ఫాస్ట్ క్యాంటీన్లను ఏర్పాటు చేయాలని కోరుతూ శనివారం రవాణా శాఖ మంత్రి, జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్‌లకు వినతిపత్రం అందజేశారు. జిహెచ్ఎంసి పరిధిలో 5 రూపాయ లకే ఇందిరమ్మ బ్రేక్‌ఫాస్ట్, అన్నపూర్ణ భోజనం సరఫర చేస్తున్నారని, అయితే కేంద్ర ప్రభుత్వ అధీనంలో ఉన్న కంటోన్మెంట్ బోర్డు ప్రాంతాల్లో ఈ పథకాన్ని అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. అందుకు మంత్రి పొన్నం ప్రభాకర్ జిహెచ్ఎంసి కమిషనర్ సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే శ్రీగణేష్ తెలిపారు.

## కంటోన్మెంట్ అభివృద్ధికి కృషి : బానుక నర్మద



ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న బోర్డు మెంబర్ బానుక నర్మద

**కంటోన్మెంట్, డిసెంబరు 13 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని వివిధ ప్రాంతాల్లో నెకొన్న సమస్యలు, వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని బోర్డునామినేటెడ్ మెంబర్ బానుక నర్మద మల్లికార్జున్ తెలిపారు. బస్తీ బాటక కార్యక్రమంలో భాగంగా శనివారం 6వ వార్డు మహాత్మ నగర్‌లో ఆమె పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రోడ్లు,డ్రైనేజీలు అస్తవ్యస్థంగా ఉన్నాయని, మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని స్థానికులు ఆమె దృష్టికి తెచ్చారు. తన దృష్టికి వచ్చిన సమస్యలను వీలైనంత త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బస్తీ పెద్దలు ప్రేమ్ కుమార్, రాజు,ప్రభు, ఖదీర్, మునియమ్మ, జమీన్,నీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ నృత్యరీతులు, సంస్కృతి సంప్రదాయాలు ఎంతో గొప్పవి : జపాన్ దేశ ఒడిస్సీ నృత్య కళాకారులు



జపాన్ దేశ ఒడిస్సీ నృత్య కళాకారులను సత్కరించిన దృశ్యం

**చిక్కడపల్లి, డిసెంబరు 13 ప్రభాతవార్త :** భారతీయ నృత్యరీతులు, సంస్కృతి సంప్రదాయాలు తమపై ఎంతో ప్రభావితం చూపాయని జపాన్ ఒడిస్సీ నృత్య కళాకారులు వ్యాఖ్యానించారు. నాలుగు రోజుల భారత పర్యటన నిమిత్తం నగరానికి వచ్చిన జపాన్ దేశానికి చెందిన ఒడిస్సి నృత్య కళాకారులను చిక్కడపల్లిలో నవ్య నాటక సమితి, నృత్యమాల అకాడమీ ఆధ్వర్యంలో జపాన్ దేశ ఒడిస్సీ నృత్య కళాకారులు యుకియేసాటో, ఫుయుమి నరిటా, యుకాకో మాసేలను సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా జపాన్‌దేశ ఒడిస్సీ నృత్య కళాకారులు యుకియే సాటో, ఫుయుమి నరిటా, యుకాకో మాసే మాట్లాడుతూ భువనేశ్వర్ లో ఒడిస్సి నృత్యంలో నిష్ణాతులైన వారి వద్ద శిక్షణ పొంది తమ దేశంలో కూడా నృత్య అకాడమీలను ప్రారంభించి తమ దేశానికి చెందిన వారికీ శిక్షణ ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు వేమరాజు విజయ్ కుమార్, నిష్ఠల సుధామాల మాధవిమాల, చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయం: కార్పొరేటర్



లింగంపల్లిలో పాదయాత్ర చేస్తున్న కార్పొరేటర్ నాగేందర్‌యాదవ్

**శేరిలింగంపల్లి, డిసెంబరు 13 ప్రభాతవార్త :** ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయమని కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ అన్నారు.శేరిలింగంపల్లి డివిజన్‌లోని లింగంపల్లి గ్రామం, వెంకట్‌రెడ్డి కాలనీలో పలు సమస్యలపై, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై స్థానిక నాయకులతో కలిసి పాదయాత్ర చేశారు. లింగంపల్లి విలేజ్ కమ్యూనిటీ భవనం పనులను కార్పొరేటర్ నాగేందర్ యాదవ్, రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కమ్యూనిటీ భవనాన్ని త్వరలో పూర్తి చేయిస్తామన్నారు. అలాగే లింగంపల్లి విలేజ్, వెంకట్‌రెడ్డి కాలనీలో సీసీరోడ్లు దాదాపుగా పూర్తయ్యాయని, మిగిలిన రోడ్లు త్వరలో ప్రారంభించి పూర్తి చేయిస్తామన్నారు. తాగునీటి క్లోరినేషన్, దోమల నివారణ, విద్యుత్ సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈ భాస్కర్, డివిజన్ గౌరవ అధ్యక్షుడు వీరేశంగౌడ్, లింగంపల్లి విలేజ్ డెవలప్‌మెంట్ కమిటీ ప్రెసిడెంట్ గడ్డం రవియాదవ్, కొయ్యాడ లక్ష్మణ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక రంగాల్లో యాదవులు ముందుండాలి

**అఫ్జల్‌గంజ్, డిసెంబరు 13 ప్రభాతవార్త:** రాష్ట్ర పర్యటన నిమిత్తం నగరానికి వచ్చిన ఉత్తర్‌ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్‌యాదవ్‌ను పలువురు యాదవులు మర్యాద పూర్వకంగా కలిశారు. మాజీ పార్లమెంట్ సభ్యులు మందడి అంజన్‌కుమార్‌యాదవ్,రాజ్యసభ సభ్యులు మందడి అనిల్‌కుమార్‌యాదవ్‌తో కలిసి జై భవాని వ్యాయంశాల నిర్వాహకులు ఐతం జైహింద్‌యాదవ్ అఖిలేష్‌యాదవ్‌ను శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.



అఖిలేష్ యాదవ్‌ను సన్మానిస్తున్న జైహింద్ యాదవ్

# అన్ని రంగాల వారి కృషితో సమాజ అభివృద్ధి

## హర్యానా పూర్వ గవర్నర్ బండారు దత్తాత్రేయ




వివిధ రంగాలకు చెందినవారికి పురస్కారాలు ప్రదానం చేస్తున్న బండారు దత్తాత్రేయ

**చిక్కడపల్లి, డిసెంబరు 13 (ప్రభాతవార్త):** సమాజ అభివృద్ధిలో వైద్యం, గానం, సామాజిక సేవ, విద్య వంటి అన్ని రంగాల వారి కృషితోనే సాధ్యం అని హర్యానా పూర్వ గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. శనివారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభ ప్రధాన వేదికపై భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో తేజస్విని కల్చరల్ అసోసియేషన్ అధినేత, ప్రముఖ గాయకుడు ఎస్.బి.సుధాకర్ ఆధ్వర్యంలో విఖ్యాత గాయకుడు ఘంటసాల జయంతి సందర్భంగా సినీ కవి ఆచార్య ఆత్రేయ రచించిన గీతాలాపన ప్రముఖ గాయకుడు సుధాకర్ స్వరసారథ్యంలో బృంద గానం చేశారు. సభను ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ వోలేటి పార్వతీశం ప్రారంభించగా, సభకు ఏపీ అధికార బాషా సంఘం పూర్వ ఛైర్మన్ పి విజయ్ బాబు అధ్యక్షత వహించిన సభా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బండారు దత్తాత్రేయ అమెరికాలో కెవిన్ ఫ్రెండ్లీ ఫౌండేషన్ ఛైర్మన్ వినోద్ కుమార్‌ను సేవా వదాన్య బిరుదుతో, అనితను ప్రతిభా సామ్రాజ్ఞి బిరుదుతో డాక్టరు సుంకోజి భాస్కరాచారిని నవ్య ధన్వంతరి అవార్డ్‌తో డాక్టర్ రఘురాం డాక్టర్ హిమ బిందులను, నవ జగతి ధన్వంతరి బిరుదుతో సురేఖ విజయలక్ష్మి, ప్రవీణ్ కుమార్‌లను సుస్వర గాన సుధాకర బిరుదుతో సత్కరించి మాట్లాడారు. మంచి పనిచేసేవారికి సత్కారం సత్ఫలితం ఇస్తుందన్నారు అధ్యక్షత వహించిన ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం పూర్వ ఛైర్మన్ విజయబాబు మాట్లాడుతూ ఆత్రేయ గీతాలు విషాదం విరహం ప్రేమతో శ్రీతల గుండెకి తాకుతాయి అన్నారు. వేదికపై ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ వోలేటి పార్వతీశం ప్రభుత్వ అధికారి వెంకటాచారి సంఖ్యా శాస్త్రవేత్త దైవజ్ఞశర్మ తదితరులు పాల్గొనగా సంస్థ స్థాపకుల రాణి సుధాకర్ సుధాకర్ పర్యవిక్షణ చేయగా గాంధీ వ్యాఖ్యానం వీణాపాణి మంత్ర ఉచ్చారణ అద్భుతంగా జరిగింది.



క్రీడాకారులతో కేంద్ర టిఎన్‌జిఒ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి

## ముగిసిన టిఎన్‌జిఓ వార్షిక క్రీడా సంబురాలు

**గన్‌ఫౌండ్రి, డిసెంబరు 13, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమ, క్రీడా స్ఫూర్తిని పెంపొందించే లక్ష్యంతో తెలంగాణ నాన్ గజిటెడ్ ఉద్యోగుల హైదరాబాద్ జిల్లా ఆధ్వర్యంలో ప్రతి ఏటా మాదిరిగానే ఈఏడు ఉద్యోగులకు వార్షిక క్రీడాలను పోటీలను నిర్వహించారు. క్రికెట్, వాలీబాల్, షటిల్, అథెటిక్స్ వంటి పలు క్రీడా విభాగాలలో ఉద్యోగులు తమ ప్రతిభను ప్రదర్శించారు. క్రీడా ముగింపు ఉత్సవాలకు తెలంగాణ నాన్ గజిటెడ్ కేంద్ర సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎం.ఎస్ ముజీబ్‌హుస్సేనీ ముఖ్యఅతిథులుగా విచ్చేసి విజేతలకు బహుమతులను అందచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు, ఉద్యోగుల మధ్య బంధాలను బలోపేతం చేస్తాయన్నారు. హైదరాబాద్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి, కార్యవర్గసభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకట్,శైలజ, జిల్లా అధ్యక్షులు విక్రమ్‌కుమార్, కార్యదర్శి కుర్రాడి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు కె.ఆర్.రాజ్‌కుమార్, కె. శ్రీకాంత్, ఖాలేద్ అహ్మద్, శంకర్, గీత, ముఖీం ఖురేషి, శ్రీధర్, వివిధ యూనిట్ల అధ్యక్షులు, కార్యదర్శులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

## దేవి దేవాలయంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ

**చాంద్రాయణగుట్ట, డిసెంబరు 13 ప్రభాతవార్త :** హరిహర పుత్ర శ్రీ అయ్యప్పస్వామి నామస్మరణంతో చాంద్రాయణగుట్ట పుర వీధులు మార్మోగాయి. శనివారం అయ్యప్ప సేవా సమితి, దేవి దేవాలయ మహా యజ్ఞ సమితి ఆధ్వర్యంలో శ్రీఅయ్యప్ప స్వామి 37వ మహా పడి పూజను అత్యంత వైభంగా నిర్వహించారు.పురోహితులు పరంకుశం సుధీర్ కుమారాచార్యులు, ప్రమోద్‌కుమార్ కార్యాంకర్లు గణపతి హోమం,శ్రీ అయ్యప్ప స్వామి మహా పడి పూజను జరిపారు.ఈ కార్యక్రమంలో గురుస్వాములు జగన్, రమేష్, నవీన్‌గౌడ్, గణేష్, వెంకటేష్ ముదిరాజ్, వెంకటరమణ పాల్గొన్నారు.

## డివిజన్ల పునర్విభజన అశాస్త్రీయం

### కోర్టును ఆశ్రయించనున్న భాగ్యనగర్ పునర్నిర్మాణ సమితి

**చార్మినార్, డిసెంబరు 13 ప్రభాతవార్త :** జిహెచ్ఎంసి చేపట్టిన డివిజన్ల పునర్విభన పూర్తిగా అశాస్త్రీయంగా,పాతబస్తీలోని ఓ పార్టీకి అనుకూలంగా ఉందని భాగ్యనగర్ పునర్నిర్మాణ సమితి ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. హరిబౌలిలోని అక్కన్న మాదన్న ప్రార్థన మందిరంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో భాగ్యనగర్ పునర్నిర్మాణ సమితి అధ్యక్షులు జి.అరవింద్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ పార్టీల అభిప్రాయాలు తీసుకోకుండ ఏక పక్షంగా డీలిమిటేషన్ చేశారని విమర్శించారు.కొత్తగా ఏర్పాటు చేసిన డివిజన్లలో కొన్నింటి పేర్లను తొలగించటంతో పాటు ఇష్టానుసారంగా విభజించారని, ఈ విషయమై జిహెచ్ఎంసికి ఫిర్యాదు చేశామని ఆయన తెలిపారు. డివిజన్ల డీలిమిటేషన్ విషయమై అఖిల పక్ష పార్టీల నిర్ణయం మేరకు త్వరలో న్యాయ స్థానాన్ని ఆశ్రయించనున్నట్లు ఆయన తెలియజేశారు.ఈ సమావేశంలో అఖిల పక్ష పార్టీల ప్రతినిధులు కె.వెంకటేష్, చేతన్ సూరి, పెద్దోజు రవీందర్‌చారి, ఎస్.పి.క్రాంతికుమార్, ఎం.విజయ్ కుమార్, డి.ప్రభాకర్, ఎ.సతీష్ కుమార్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.



సమావేశంలో ఐక్యతను చాటుతున్న అఖిల పక్ష నేతలు



అఖిలేష్ యాదవ్‌ను కలిసిన మహేష్ యాదవ్

## అఖిలేష్‌యాదవ్‌ను కలిసిన మహేష్ యాదవ్...

**బేగంపేట డిశంబరు 13,ప్రభాతవార్త:** ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్ ను మోండా మార్కెట్ కు చెందిన బీఆర్ఎస్ నాయకులు మహేష్ యాదవ్‌ను కలిశారు.నందిహిల్స్‌లోని కేటీఆర్ నివాసానికి వచ్చిన అఖిలేష్ యాదవ్ కు మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మహేష్ యాదవ్ ను పరిచయం చేసారు.తన సోదర సమానుడని బీఆర్ఎస్ పార్టీ చురుకైన కార్యకర్త అని తలసాని పరిచయం చేసారు.

## క్రిస్టియన్ మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి షబ్బీర్ ఆలీ

**బేగంపేట, డిసెంబరు 13, ప్రభాతవార్త :** క్రిష్టియన్ మైనార్టీల సంక్షేమానికి సిఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని, ఎస్సీ, ఎస్టీ ఓబీసీ మైనార్టీ వ్యవహారాల ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ ఆలీ అన్నారు. ఇండియన్ క్రిస్టియన్ జర్నలిస్ట్స్ కలెక్టివ్ ఆధ్వర్యంలో సీఎస్ఐ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లోని ఆడిటోరియంలో శనివారం సెమీ క్రిస్మస్ ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ క్రిస్మస్ సందర్భంగా చర్చిల మరమ్మతుల నిర్మాణాలకోసం ప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తుందని చెప్పారు. ముఖ్యంగా ఈ ఏడాది క్రిస్మస్ సందర్భంగా కేటాయించిన నిధుల్లో గ్రామీణ ప్రాంతాల్లో ఇండిపెండెంట్ చర్చిలు సౌకర్యాల లేమితో ఉన్నాయని వాటికి మొదటి ప్రాధాన్యతనివ్వాలని అధికారులకు సూచించినట్లు చెప్పారు. అలాగే చర్చిల్లో పనిచేసే పాస్టర్లు కూడా ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నారని, వారికి రూ 5వేల ఆర్థిక సహాయం ఇస్తామని మేనిఫెస్టోలో ఉన్నాయని, దాన్ని అమలు చేయాలంటే సరియైన వ్యవస్థ లేదని అన్నారు.అందువల్ల కేవలం 7మందికి మాత్రమే దీన్ని అందిస్తున్నామని అన్నారు.కొన్ని చోట్ల చర్చిల మీద క్రైస్తవుల మీద మతోన్మాదులు దాడులు చేస్తున్నారని ఇలాంటి వాటిని జరగకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలి అనేది జర్నలిస్టులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన అడ్వయిజరీ కమిటీకి సూచనలు ఇవ్వాలని చెప్పారు. అలాగే క్రైస్తవులకు ఎలాంటి పథకాలు అందించాలన్నారు. ఎలాంటి కార్యక్రమాలు చేపట్టాలి అనే దానిపై క్రైస్తవ జర్నలిస్టులు తమకు సూచనలు ఇవ్వాలని చెప్పారు.రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఈ ఒక్క ఏడాదిలోనే చర్చిల నిర్మాణాలు, శ్మశానవాటికల మరమ్మతుల కోసం సుమారు 130 కోట్లు ఖర్చు చేసిందని చెప్పారు.గత పదేళ్ల కాలంలో దేశంలో ఏమి జరుగుతుందో చూస్తున్నామని రాజ్యాంగ హక్కులపై దాడులు మైనార్టీలపై దాడులు పెరిగి పోతున్నాయని హక్కులను హరించి వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు.మత స్వేచ్ఛ అనేది లేకుండా పోతుందని,ఇలాంటి వాటిపై క్రిస్టియన్ జర్నలిస్టులు దృష్టి సారించాలని వీటిని సమాజం దృష్టికి తేవాలని ఆయన సూచించారు.జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు మాట్లాడుతూ క్రిస్టియన్ జర్నలిస్ట్‌లందరూ ఒక వేదిక మీదికి వచ్చి క్రిస్మస్ వేడుకలు జరుపుకోవడం హర్షించదగ్గ విషయం అన్నారు.క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్‌కార్పొరేషన్ ఛైర్మన్ దీపక్ జాన్ మాట్లాడుతూ క్రైస్తవులకు అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు.పాస్టర్ పురుషోత్తం ,పాస్టర్ సుశీల్ విక్టర్‌లు క్రిస్మస్ సందేశాన్ని అందించారు.కేక్ ను కట్ చేసి ఒకరి కొకరు క్రిస్మస్ శుభాకాక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో తెలంగాణా మైనార్టీ కమీషన్ వైస్ ఛైర్మన్ శంకర్‌లూర్, మాజీ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి మిన్నీ మాథ్యూ,మాజీ డీజీపీలు స్వర్ణజీత్‌సేన్, బాబూ రావు, మాజీ అదనపు డీజీ డిటీ నాయక్,మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండి సబిత,ప్రొఫెసర్ స్టీఫెన్‌సన్, హిందూ రెసిడెంట్ ఎడిటర్ రవిరెడ్డి, సీనియర్ జర్నలిస్టులు జాన్ శశిధర్, సుశీల్ రావు, జోనారామారావు, జాషువా శ్యాంసన్, జోయల్‌కుమార్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న షబ్బీర్‌ఆలీ

# తల్లిదండ్రులను ప్రతీఒక్కరూ గౌరవించాల్సిందే

## తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు డా. రమణాచారి



ఉదయవర్లును సాహితీ పురస్కారంతో సత్కరిస్తున్న రమణాచారి, విజయకుమార్ తదితరులు

**నాంపల్లి, డిసెంబరు 13 ప్రభాతవార్త :** మనకు జన్మనిచ్చి, పెంచి పోషించి పౌరులుగా తీర్చిదిద్దిన తల్లిదండ్రులను ప్రతీ ఒక్కరూ గౌరవిస్తూ పూజించాల్సిందేనని తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి నొక్కి వక్కాణించారు.కన్నతండ్రిని స్మరించుకొంటూ గౌరవిస్తూ ఆయన ఆశయాలను, ఆలోచనలు ముందుకు తీసుకువెళ్లడంతోపాటు జయంతి రోజున ప్రముఖులకు ఆయన పేరుమీద స్మారక సాహితీ పురస్కారం ప్రదానం చేస్తున్న సంస్థ అధ్యక్షుడు వేమరాజు విజయకుమార్ అభినందనీయుడు, నేటితరానికి స్ఫూర్తికర్త, సమాజ వికాసానికి కారకుడని రమణాచారి కొనియాడారు. నవ్యసాహితీ సమితి, నవ్యనాటక సమితి సంయుక్త ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవరాయ తెలుగుభాషా నిలయంలోని డా. రావిచెట్టు రంగారావు కళావేదికలో ఆచార్య టి.గౌరీశంకర్ సభాధ్యక్షతన జరిగిన ప్రముఖ రచయిత, నవ్యసాహితీ సమితి వ్యవస్థాపకుడు వేమరాజు నరసింహారావు 97వ జయంతి సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. కె.వి.రమణాచారి విశిష్ట అతిథులు జి.వసుంధర, డా. ఆచార్య ఫణీంద్ర, డా. జిఎల్‌కె.దుర్గ, వేమరాజు విజయ కుమార్, డా. యు.కుసుమకుమారి తదితరులతో కలిసి ప్రముఖ పత్రికా రచయిత, శ్రీకృష్ణదేవ రాయ తెలుగు భాషానిలయం కార్యదర్శి టి. ఉదయవర్లును ఘనంగా సత్కరించి వేమరాజు నరసింహారావు స్మారక సాహితీ పురస్కారం ప్రదానంచేసి శుభాభినందనలు తెలిపి ప్రసంగించారు. వేమరాజు నరసింహారావు తెలుగుభాషాభిమాని, గొప్ప కవి, రచయిత అని గుర్తుచేశారు. వేమరాజు నరసింహారావు పేరున ఈ సాహితీ పురస్కారం ఉదయవర్లుకు ప్రదానం చేయడం ఎంతో సబబుగా ఉందని, పురస్కార స్వీకారానికి సంపూర్ణ అర్హుడని ఆయన్ను ప్రశంసించారు. అనంతరం మిగతా అతిథులు మాట్లాడారు.



సమావేశానికి హాజరైన బిఆర్ఎస్ నాయకులు

## బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

**శేరిలింగంపల్లి, డిసెంబరు 13 ప్రభాతవార్త :** శేరిలింగంపల్లి నియోజక వర్గంలో బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషిచేయాల్సిన అవసరం ఉందని ఆ పార్టీ నియోజక వర్గ నాయకులు పేర్కొన్నారు. శేరిలింగంపల్లి డివిజన్‌లో బీఆర్ఎస్ నేత మారబోయిన రవికుమార్ ఆధ్వర్యంలో ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతా రెడ్డి, మల్లారెడ్డి, సంగారెడ్డి, శ్రీనివాస్,అల్లావుద్దీన్ పటేల్ హాజరై ప్రసంగించారు. రాబోయే ఎన్నికల వరకు పార్టీని మరింత పటిష్టం చేసే దిశగా ప్రతి కార్యకర్త సన్నద్దం కావాలన్నారు. ఇటీవల జీహెచ్ఎంసీ వార్డుల విభజనలో భాగంగా శేరిలింగంపల్లి డివిజన్ మూడు డివిజన్లు గా విభజించారని రానున్న కార్పొరేటర్ ఎన్నికల్లో బీఆర్ఎస్ జెండా ఎగురవేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. త్వరలో జీహెచ్ఎంసీ ఎన్నికలు వస్తాయని, డివిజన్ నాయకులు, కార్యకర్తలు సిద్దంగా ఉండాలని, పార్టీ గెలుపుకు కలిసికట్టుగా పనిచేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవికుమార్ యాదవ్, వెంకట్‌రెడ్డి, సాయినందన్,శ్రీకాంత్‌యాదవ్, శ్రీశైలం,సంతోష్ ముదిరాజ్, బాలరాజ్‌గౌడ్, ఎండీ గౌస్, అనంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామిదేవాలయానికి ఆర్థిక సాయం

**శేరిలింగంపల్లి, డిసెంబరు 13 ప్రభాతవార్త :** హిందూ, ముస్లిం సమైక్యతతో సోదరభావంతో మెలగటం మతసామరస్యతకు అద్దంపడుతుందని చందానగర్ మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతారెడ్డి అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రేమ్‌నగర్ బ్లాక్ 2లో నిర్మిస్తున్న అభయ ఆంజనేయస్వామి దేవాలయ నిర్మాణానికి కొండాపూర్ డివిజన్ నాయకులు అల్లావుద్దీన్ పటేల్ 50వేల నగదు(150 సిమెంట్ బ్యాగ్స్)ను ఆర్థిక సాయంగా అందించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతారెడ్డి మాట్లాడుతూ హిందూ దేవాలయ నిర్మాణానికి అల్లావుద్దీన్ ఆర్థిక సాయం చేయటం గొప్పవిషయమన్నారు.కొండాపూర్ డివిజన్‌లో సామాన్య ప్రజానికానికి, మైనార్టీ సోదరులకు ఆయన చేస్తున్న సహాయ, సహకారాలు గర్వించదగినవని ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మారబోయిన రవికుమార్, మల్లారెడ్డి, సంగారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, సంతోష్, బాలరాజ్,గౌస్,అనంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బోయిగూడలో గ్యార్మీ

**సికింద్రాబాద్, డిసెంబరు 13 ప్రభాతవార్త :** బోయిగూడ జయప్రకాశ్ నగర్‌లో శనివారం నిర్వహించిన గ్యార్మి కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పద్మారావునగర్ ఇంచార్జి గుర్రం పవన్‌కుమార్‌గౌడ్, కార్పొరేటర్ హేమలత పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ప్రార్థనలు జరిపారు. కార్యక్రమంలో మహేందర్‌గౌడ్, గ్యార్మి కమిట్ అధ్యక్షులు ఎండీ పషు, అను, షేక్‌వసీం, ముక్క శ్రీనివాస్, అబ్బాస్‌ఖాన్, మారియో, నాగలక్ష్మీ, నీరజ్ పాల్గొన్నారు.

## సిక్కిం మాజీ గవర్నర్ రామారావు జయంతి



రామారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నేతలు

**చిక్కడపల్లి డిసెంబరు 13, ప్రభాతవార్త :** సిక్కిం మాజీ గవర్నర్ వి రామారావు 90వ జయంతి కార్యక్రమం రాంనగర్ గుండు చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. బిజెపి అడిక్‌మెట్ డివిజన్ అధ్యక్షుడు పాశం సాయికృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ శేషసాయి కౌండిన్య ప్రసాద్, బాబు సుబ్రహ్మణ్యం, ఓంప్రకాష్, చంద్రశేఖర్, హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

## 'కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం రూ. 30వేలు ఇవ్వాలి'

**శేరిలింగంపల్లి, డిసెంబరు 13 ప్రభాతవార్త :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యావంతులకు ఉద్యోగావకాశాలు కల్పించకపోవటమే కాకుండా కాంట్రాక్టర్ కార్మికులకు కనీసవేతనం చెల్లించక పోవటం సిగ్గుచేటని తెలంగాణ రాష్ట్ర లోక్‌జనశక్తి పార్టీ లేబర్‌సెల్ జనశక్తి మజ్దూర్ సభ అధ్యక్షులు జి.సురేందర్ ఆరోపించారు.కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు, విద్యావంతులకు ఉద్యోగావకాశాలను కల్పించలేకపోవడంపై భెల్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఉన్నత చదువులు చదివి నిరుద్యోగులుగా కూటి కోసం ఏదో ఉపాధి చేసుకుందామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వరంగ, ప్రైవేటురంగాలలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికు లకు ప్రభుత్వం నిబంధనల ప్రకారం వేతనాలు చెల్లించకపోవటంతో శ్రామికుల శ్రమదోపిడీ జరుగు తుందని ఆయన నిప్పులు చెరిగారు. దేశానికి స్వాతంత్ర్యం సిద్దించి 80ఏళ్లు కావస్తున్నా 76 ఏళ్లుగా భారత రాజ్యాంగ దినోత్సవాలు జరుపుకుంటున్నా ఇంకా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వరంగ సంస్థల్లో కాంట్రాక్టు కార్మికుల శ్రమకు తగిన కనీస వేతనాలు చెల్లించక లక్షలాది కుటుంబాలను పేదరికంలోనికి నెడుతున్నారన్నారు. నిజంగా ప్రభుత్వాలు పేదలపక్షంగా పాలన సాగిస్తే నెలకు 10నుంచి 15వేల వేతనాలు ఇవ్వడమేమిటని ప్రశ్నించారు. మూడు, నాలుగు దశాబ్దాలుగా పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు నేటికి ఇంకా 15 వేల రూపాయలు వేతనాలు చెల్లించటం దారుణ మన్నారు, నిత్యావసరాల దరలు, ప్రైవేటువిద్యా సంస్థల లో ఫీజులు, ప్రైవేటు ఆసుపత్రుల్లో ఫీజులు, ఇంటి కిరాయి దినసరి ఖర్చులు చేస్తూ మధ్యతర గతి కుటుంబీకులు బ్రతికే పరిస్థితులు కనిపించ టం లేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్ప టికైనా స్పందించి కాంట్రాక్టు కార్మికులకు కనీసం వేతనం 30వేల రూపాయలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## రాష్ట్ర రాజకీయాల్లో సత్తా చాటుతాం

### ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్

**హైదరాబాద్ డిసెంబరు 13 ప్రభాతవార్త :** దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాల లో ఇప్పటికే క్రియాశీలక రాజకీయాలలో రాణిస్తున్న ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్(ఐయుఎంఎల్) రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలోనూ సత్తా చాటుతామని లీగ్ రాష్ట్ర అధ్యక్షుడు, న్యాయవాది మహమ్మద్ షకీల్ తెలిపారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో లీగ్ ముఖ్య నేతలతో కలిసి ఆయన మాట్లాడుతూ కేరళ, తమిళనాడు రాష్ట్రాలలో ఇప్పటికే సేవారంగంలో, క్రియాశీలక రాజకీయాలలో ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ నేతలు రాణిస్తున్నారని మున్ముందు రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో స్థానిక, జిహెచ్ఎంసి ఎన్నికల్లో కూడా ఐయుఎంఎల్ పోటీ చేస్తుందన్నారు. తెలంగాణలో న్యాయం, సాధికారతతో కూడిన కొత్త శకానికి నాంది పలుకుతూ నేటి నుండి రాష్ట్ర రాజకీయాల్లో అధికారికంగా అడుగుపెడుతునట్లు ఆయన తెలిపారు. మైనార్టీలు, దళితులు, బీసీలు అణగారిన వర్గాల సమగ్ర సాధికారత కోసం, సామాజిక న్యాయం సాధించడమే లక్ష్యంగా లీగ్ పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో షాహీద బేగం, అస్పియా అహ్మద్ అల్ కసేరి,షేక్ చాంద్ పాషా,సయ్యద్ ఫయాజ్ హాష్మీ, మహమ్మద్ ఫజల్,షేక్ బాజీ బాబా తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న మహమ్మద్ షకీల్



బ్రాహ్మణవాడీలో సమస్యలు తెల్సుకుంటున్న ఎమ్మెల్యే తలసాని

## డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే

**బేగంపేట, డిసెంబరు 13, ప్రభాతవార్త :** బేగంపేట బ్రాహ్మణవాడీ లైన్ నెంబర్ 3లో డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తామని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. శనివారం బేగంపేట డివిజన్ పరిధిలోని బ్రాహ్మణవాడీలో ఎమ్మెల్యే అధికారులతో కలిసి పర్యటించారు. ప్రధానంగా నిత్యం రోడ్డుపై డ్రైనేజీ నీరు ప్రవహిస్తూ అటు వాహనదారులు, ఇటు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఖైరతాబాద్ పరిధిలోని ఉమానగర్ ప్రాంతం నుంచి డ్రైనేజీ నీరు బ్రాహ్మణవాడీలోకి చేరుతుందని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే అక్కడి నుంచే ఖైరతాబాద్ ఈఈతో ఫోన్‌లో మాట్లాడి వాటర్‌వర్క్స్, ఖైరతాబాద్ జోన్ జీహెచ్‌ఎంసీ అధికారులు కో ఆర్డినేషన్ చేసుకుని బ్రాహ్మణవాడీలోకి డ్రైనేజీ నీరు రాకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అవసరమైతే నూతన పైప్‌లైన్ ఏర్పాటు చేయాలని చెప్పారు. ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్ టి.మహేశ్వరి శ్రీహరి, వాటర్‌వర్క్స్ జీఎం వినోద్, డిజీఎమ్ ఆశీష్, నాయకులు టి.శ్రీహరి, నరేందర్, ఆరీఫ్, శేఖర్‌ముదిరాజ్, అఖిల్ ఉన్నారు.

## సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### మహంకాళీ ఇన్‌స్పెక్టర్ రమేష్‌గౌడ్



సైబర్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

**బేగంపేట డిసెంబరు 13, ప్రభాతవార్త :** సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మహంకాళీ ఇన్‌స్పెక్టర్ రమేష్‌గౌడ్ అన్నారు. శనివారం సైబర్ క్రైం మోసాలపై అవగాహనలో భాగంగా ఎస్టీ రోడ్డు చెన్నై షాపింగ్ మాల్ సిబ్బందికి, కస్టమర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రమేష్‌గౌడ్ మాట్లాడుతూ, క్రైమ్ ఓటీపీ ఫ్రాడ్, డిజిటల్ అరెస్ట్, ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్ గురించి వివరించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. టోల్ ఫ్రీ నెంబర్ 1930 ప్రాముఖ్యతను వివరించారు. ఎవరైనా సైబర్ క్రైమ్ బారిన పడినట్లైతే వెంటనే వారు దగ్గరలోని పోలీసుస్టేషన్‌లో సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సై శ్రీధర్, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యారంగంలో సేవలకు గుర్తింపుగా త్రిమూర్తులుకు అవార్డు



స్కూల్ ఎక్స్‌లెన్స్ అవార్డును అందుకుంటున్న డాక్టర్ త్రిమూర్తులు

**గచ్చిబౌలి, డిసెంబరు 13 ప్రభాతవార్త :** విద్యా రంగంలో చేసిన విశిష్ట సేవలకు గుర్తింపుగా శేరిలింగంపల్లికి చెందిన డాక్టర్ పొన్నాడ త్రిమూర్తులు స్కూల్ ఎక్స్‌లెన్స్ అవార్డును అందుకున్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యారంగ ప్రముఖులు, విద్యావేత్తలతో శనివారం మాదాపూర్ హైటెక్స్‌లో 'ఈటి టెక్ ఎక్స్-2025' సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో భాగంగా విద్యారంగంలో చేస్తున్న సేవలు, నాణ్యమైన విద్య కోసం ప్రోత్సాహం, నూతన ఆవిష్కరణల రంగంలో పలు అవార్డులను అందించారు. ఈ క్రమంలో స్కూల్ ఎక్స్‌లెన్స్ అవార్డును శేరిలింగంపల్లికి చెందిన విద్యా గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్, లయన్ డాక్టర్ పొన్నాడ త్రిమూర్తులుకు ప్రకటించారు. ఈమేరకు నిర్వాహకులు అవార్డును పొన్నాడ త్రిమూర్తులుకు అందజేశారు.అవార్డు అందుకున్న సందర్భంగా త్రిమూర్తులు మాట్లాడుతూ విద్యా రంగంలో సేవలకు గుర్తింపుగా ఇటువంటి అవార్డులు అందజేయడం సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా త్రిమూర్తులును విద్యాగ్రూప్ ఆఫ్ స్కూల్స్ ప్రతినిధులు, విద్యావేత్తలు అభినందించారు.

## ముగిసిన గుండం బాలాజీ బ్రహ్మోత్సవాలు



బ్రహ్మోత్సవాలు ముగింపు క్రతువు

**అల్వాల్, డిసెంబరు 13 ప్రభాతవార్త:** దేవుని అల్వాల్‌లోని చారిత్రాత్మకమైన గుండం బాలాజీ బ్రహ్మోత్సవాలు శనివారంతో ముగిసాయి. ఉత్సవాలు ఆఖరిరోజు స్వామివారికి పూర్ణాహుతి, ఘటాభిషేకం, చక్రస్నానంతో పాటుగా ప్రత్యేక అలంకరణ తదితర పూజలను నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఆలయ వంశ పారంపర్య ధర్మకర్తలు పరాంకుశం మాధవ్ ఆద్వర్యంలో బ్రహ్మోత్సవాలు జరిగాయి.

## అల్వాల్‌లో క్రిస్మస్ కార్నివాల్

**అల్వాల్, డిసెంబరు 13 ప్రభాతవార్త:** అల్వాల్‌లో జరిగిన క్రిస్మస్ కార్నివాల్‌లో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పాస్టర్ ప్రేయర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో జరిగిన ఉత్సవంలో రాజకీయ ప్రముఖులుతో పాటు పెద్ద సంఖ్యలో క్రిస్టియన్‌లు పాల్గొన్నారు. ర్యాలీ బతుకమ్మ పార్కు నుంచి మంజీరా కాలనీ, ఓల్డ్అల్వాల్, విబిఆర్ గార్డెన్ తదితర ప్రాంతాలులో సాగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి బిఆర్ఎస్ నేతలు డోలి రమేష్, అనీల్ కిషోర్, ప్రేమ్ కుమార్ పాస్టర్‌లు సోమశేఖర్, మృత్యుంజయ, సాల్మన్ తదితరులు పాల్గొన్నారు.




కార్నివాల్‌లో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

# బిసిలకు 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలి

**సైఫాబాద్, డిసెంబరు 13 ప్రభాతవార్త:** కాంగ్రెస్, బిజెపి, బిఆర్‌ఎస్‌పార్టీలు బిసిలకు 42 శాతం రిజర్వేషన్‌లు కల్పించకుండా ఫుట్‌బాల్ ఆడుకుంటున్నాయని బిసి నేతలు ధ్వజమెత్తారు. 14,17 తేదీలలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలతోపాటు, ఎంపిటిసి, జెడ్‌పిటిసి ఎన్నికల్లో బిసిలను అన్ని స్థానాల్లో నిలబెట్టి రాజకీయ పార్టీలకు తగిన బుద్ధి చెపుతామని వారు హెచ్చరించారు. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ రాష్ట్ర మేధావుల ఫోరం ఛైర్మన్, రిటైర్ట్ ఐఎఎస్ అధికారి చిరంజీవులు, తెలంగాణ పొలిటికల్ జెఎసి ఛైర్మన్ బాలగొని బాల్‌రాజ్‌గౌడ్, నాయకులు అయిలి వెంకన్నగౌడ్, ఎలికట్టి విజయ్ కుమార్‌గౌడ్, అంబాల నారాయణగౌడ్ తదితరులు మాట్లాడుతూ కనీసం ఎంపిటిసి, జెడ్‌పిటిసి ఎన్నికల్లోగా బిసిల 42 శాతం రిజర్వేషన్‌లకు చట్టబద్ధత కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వంతోపాటు బిజెపి, బిఆర్‌ఎస్ పార్టీలు కృషి చేయాలన్నారు. ఇటీవల జరిగిన గ్రామ పంచాయితీ ఎన్నికల్లో బిసిలు అధిక సీట్లలో పోటీ చేసి 50 శాతానికిపైగా గెలుపొందడం జరిగిందని చెప్పారు. శీతకాల పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్నా రాష్ట్రానికి చెందిన పార్లమెంట్ సభ్యులు బిసిల రిజరేషన్‌ల బిల్లుపై నోరుమెదపడం లేదని విమర్శించారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌లను పదిరోజుల్లో అమలుచేసిన కేంద్ర ప్రభుత్వం బిసిల రిజర్వేషన్‌లపై నాటకాలు ఆడుతున్నాయని ఆరోపించారు. రాజకీయ పార్టీలకు చిత్తశుద్ధి ఉంటే తక్షణమే 42 శాతం రిజర్వేషన్‌లు అమలుకు కృషి చేయాలని డిమాండ్‌చేశారు. రాష్ట్రంలో 60 శాతానికిపైగా ఉన్న బిసిలను రాజ్యాధికారంలోకి రానీయకుండా అడ్డుకుంటున్నాయని, రాష్ట్ర బడ్జెట్ ప్రభుత్వం కేవలం రెండు వేల కోట్లు కేటాయించి అన్యాయం చేసిందని వారు విమరి ్శంచారు. 42 శాతం రిజర్వేషన్‌లు సాధించేవరకు ఉద్యమం కొనసాగిస్తూనే ఉంటామని వారు హెచ్చరించారు. కేంద్రంలో బిసిలకు ప్రత్యేకంగా మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, చట్టసభలలో 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని, ఉద్యోగులపై ఉన్న క్రిమిలేయర్‌ను ఎత్తివేయాలని, కే ంద్రం, రాష్ట్రంలో ఖాళీగాఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు. సమావేశంలో ఎస్.దుర్గయ్య గౌడ్, పిడికిలి రాజు, కె.వి.గౌడ్,వేణు పాల్గొన్నారు.



అభివాదం చేస్తున్న చిరంజీవులు, బాల్‌రాజ్‌గౌడ్, వెంకన్నగౌడ్, విజయ్‌కుమార్‌గౌడ్ తదితరులు



త్రిశతి పద్యమాలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

## త్రిశతి పద్యమాల పుస్తకావిష్కరించి

**రవీంద్రభారతి, డిసెంబరు 13 ప్రభాతవార్త :** మూడొందల కవితలను రసరమ్యంగా సూక్తిముక్తావళిలా రచించిన కవితల సంపుటి అర్ధమునకు సాటి అవనిలేదు త్రిశతి పద్యమాల అని ఆచార్య సంగనభట్ల నర్సయ్య అన్నారు. తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో శ్రీమానస ఆర్ట్స్ థియేటర్స్ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో ఆచార్య పరిమి రామనరసింహం సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నర్సయ్య విశిష్ట అతిథులు బ్నిం, మసన చెన్నయ్య, డా. జి.గౌతమీ దేవి, బండారుపల్లి, రఘుశ్రీ తదితరులతో కలిసి ప్రముఖ రచయిత డా. ఇ. యాదగిరి రచించిన అర్ధమునకు సాటి అవనిలేదు త్రిశతి పద్యమాలను ఆవిష్కరించి మాట్లాడారు. అర్ధము అంటే డబ్బు విశ్వరూపాన్ని కవిత్వంలో రమ్యంగా విశదీకరించిన యాదగిరి డబ్బుతో జాగ్రత్త సుమాన్ని హెచ్చరించారన్నారు. నరసింహం అధ్యక్షోపన్యాసంఒ అర్ధవంతమైన కవిత్వాన్ని చమత్కృతిగా వర్ణించి వివరించిన రచయిత యాదగిరి కృషి హర్షదాయకమన్నారు. ఈ సందర్భంగా గ్రంథకర్త, గ్రంథ కృతిస్వీకర్త దంపతులను అతిథులు ఘనంగా సత్కరించారు. సభకుముందు జరిగిన కవిసమ్మేళనం ఆహుతులను ఆకట్టుకుంది. సంస్థ అధ్యక్ష కార్యదర్శులు రామచంద్రరావు, రఘుశ్రీ సభాసమన్వయం కావించారు.

## ఘనంగా అయ్యప్ప మహాపడిపూజ

**కంటోన్మెంట్, డిసెంబరు 13 ప్రభాతవార్త:** బోయిన్‌పల్లి హన్‌మాన్ నగర్‌లో నివాసం ఉంటున్న మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్ నివా సంలో శనివారం నిర్వహించిన 35వ మహాపడిపూజకు ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్, మార్కెట్ చైర్మన్ ఆనంద్ బాబు, తెలంగాణ ఉద్యమ నేత గజ్జెల నాగేష్, మాజీ బోర్డు మెంబర్లు పాండు యాదవ్,అనితా ప్రభాకర్, కాంగ్రెస్ నాయకులు ముప్పిడి మధుకర్, సదానంద్ గౌడ్, తేజ్‌పాల్, టింకుగౌడ్, అజయ్ యాదవ్, దేవుల పల్లి శ్రీనులు పాల్గొన్నారు.

### బంజారాహిల్స్‌లో...

**జూబ్లీహిల్స్, డిసెంబరు 13, ప్రభాతవార్త :** ఖైరతాబాద్ నియోజకవర్గంలోని బంజారాహిల్స్ రోడ్‌నంబరు 10 గౌరిశంకర్‌కాలనీలో ఉన్న జంగయ్య గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్పస్వామి 18వ మహాపడి పూజా కార్యక్రమంలో ఖైరతాబాద్ డివిజన్ కార్పొరేటర్ విజయారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయ్యప్ప భక్తులు ఇక్కడ పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. అయ్యప్ప భజనతో ఈ ప్రాంతం మారుమోగింది.

## ఘనంగా బాపురమణ పురస్కార ప్రదానోత్సవం

**నాంపల్లి, డిసెంబరు 13 ప్రభాతవార్త :** బాపు రమణ అకాడమీ హైదరాబాద్ ఆత్రేయపురం ఆధ్వర్యంలో నాంపల్లిలోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామా రావు కళావేదికలో 11వ బాపురమణ పురస్కార ప్రదానోత్సవం 15 సోమవారం రాత్రి 6గంటల నుండి ఘనంగా జరపనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులు కె.రఘురామకృష్ణంరాజు, డా. కె.వి.రమణాచారి, ఎన్.శారద, ఆమని, శరత్ తదితరులతో కలిసి బాపు జయంతి సందర్భంగా ప్రముఖ కార్టూనిస్టు సుభానికి బాపు పురస్కారం; ప్రముఖ కవి జొన్నవిత్తుల రామలింగేశ్వరరావుకు రమణ పురస్కారం; ప్రముఖ సినీనటుడు, నిర్మాత, మాజీ ఎంపి మాగంటి మురళీమోహన్‌కు జీవిత సాఫల్య పురస్కారం ప్రదానం చేస్తారని, అనం తరం ప్రముఖ కార్టూనిస్ట్ సుభాని కార్టూన్ పుస్తకం, కార్టూనిస్టు రామకృష్ణ ఫౌండేషన్ సమర్పిస్తున్న బొమ్మన్ కార్టూన్ల పుస్తకాలను ఆవిష్కరిస్తారని వెల్లడించారు. ఈ కార్యక్రమానికి అధికసంఖ్యలో బాపురమణల అభిమానులు, ఔత్సాహిక ప్రేక్షకులు విచ్చేసి కార్యక్రమాన్ని ఆస్వాదించి విజయవంతం చేయాలని కోరారు.

## అలరించిన పూర్వ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు

**చిక్కడపల్లి డిసెంబర్ 13 (ప్రభాతవార్త) :** బాగ్‌లింగంపల్లి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో స్థానిక కళాశాల ప్రాంగణంలో ఇటీవల కొత్తగా చేరిన ఎంబిఏ జూనియర్ల కోసం సీనియర్ ఎంబిఏ విద్యార్థులు శనివారం నిర్వహించిన కార్యక్రమం ఉత్సాహభరితంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యా పకులు, బోధనేతర సిబ్బంది జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రిన్సిపాల్, స్టూడెంట్ కౌన్సెలర్ మిటికా క్రమశిక్షణపై స్ఫూర్తిదాయకమైన ప్రసంగాలు చేశారు. ఈ వేడుక పాటలు, నృత్యం, బీట్‌బాక్సింగ్ వంటి ఉత్సాహభరితమైన సాంస్కృతిక ప్రదర్శనలతో నిండిపోయింది. పూర్వ విద్యార్థులు జ్ఞాపకాలను పంచుకుని నృత్య ప్రదర్శన ప్రత్యేక పూర్వ విద్యార్థుల సంభాషణను కలిగి ఉంది. ఫ్రెషర్లు ర్యాంప్ వాక్‌తో ప్రేక్షకులను ఆనందపరిచారు. మిస్టర్ ఫ్రెషర్, మిస్ ఫ్రెషర్ పెర్ఫార్మర్ ఆఫ్ ది డే వంటి శీర్షికలను ప్రకటించగా , పాల్గొనేవారు అధ్యాపక సభ్యులను సత్కరించారు. ఈ కార్యక్రమానికి తోడుగా ఉత్సాహభరితమైన డీజే నృత్యం డ్యాన్స్ సెషన్‌తో గొప్పగా ముగిసింది, ఇది అందరికీ ఆనందకర మైన జ్ఞాపకాలను సృష్టించింది.

IN THE COURT OF THE HON'BLE II ADDL JUNIOR CIVIL JUDGE MEDCHAL MALKAJGIRI DISTRICT: AT: MEDCHAL
O.S.No. 798 OF 2025
BETWEEN:-
Smt. Dendukuri Nagamani and another ...PLAINTIFFS
V/s
1. The Thaisildar, Bachupally Mandal
2. All Concerned ... DEFENDANTS
To,
All Concerned
The plaintiff's in the above suit filed the above suit for Declaration to Declare that they are the only legal heirs of Late Dendukuri Krishna Kishore and the same is pending before this Hon'ble Court and posted to 17-12-2025 for appearance. If any-body is having any objection can appear before this Hon'ble court on 17-12-2025 at 10-30 AM failing which the matter will be heard and determined exparte.
(By Order Of the Court)
P. BALA KISHORE
Advocate
Sai Sadan Apartments, Street. No. 11, Himyathnagar, Hyderabad. - 500 029.
Cell No: 9848026945




చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో నృత్య కళాకారులను సత్కరించిన దృశ్యం

## శాస్త్రీయ నృత్యం వెస్టన్ డాన్స్ గీతా గానంతో వాహిని వార్షిక వేడుకలు

**చిక్కడపల్లి, డిసెంబరు 13, ప్రభాతవార్త :** శాస్త్రీయ కూచిపూడి భరత నాట్యం అదేస్థాయిలో వెస్టన్ డాన్స్ అధ్యాత్మిక భావనతో భగవత్ గీతా గానంతో బాలలతో పాటు పెద్దలు పాల్గొని ప్రేక్షకుల్ని సమ్మోహితులను చేశారు. శనివారం సాయంత్రం చిక్కడపల్లి త్యాగరాయ గానసభ ప్రధాన వేదికపై వాహిని ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ ఐదవ వార్షిక వేడుకలు కనుల పండుగగా జరిగాయి శాస్త్రీయ నృత్య గురువు రాజశ్రీ శిష్య బృందం ప్రదర్శించిన అంశాలు ఆకట్టుకున్నాయి వెస్టన్ డాన్స్ గురువు మాధవ్ శిష్య బృందం వేసిన స్టెప్స్ ఉషారు ఇచ్చాయి వీణ గురువు లక్ష్మీ పద్మావతి, సంగీతం గురువు సంగీత కీ బోర్డు శిష్య బృందం ప్రదర్శన ఆకట్టుకున్నాయి ఈ సందర్భంగా జరిగిన సభా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి పాల్గొని మాట్లాడుతూ వాహిని సంస్థ డైరెక్టర్ లక్ష్మీ ప్రియ దీక్ష దక్షత తో వివిధ కళా ప్రక్రియల్లో ప్రతిభా వంత గురువులతో శిక్షణ ఇప్పించి వారిని ఉత్తమ కళాకారులుగా సమాజానికి అందిస్తున్నారు అని అభినందించారు గతం ఎందరో గొప్ప గొప్ప కళా కారులు ప్రదర్శన ఇచ్చిన వేదిక గాన సభ అని ప్రతి కళా ప్రదర్శన లో పాల్గొన్న వారు కూడా భవిష్యత్‌లో పేరు ప్రఖ్యాతులు కళా కారులుగా తెచ్చుకోగలరు అని ఆకాంక్ష వ్యక్తం చేశారు సంస్థ డైరెక్టరు శంకర మాంచి లక్ష్మి ప్రియ సభా నిర్వహణ చేశారు.

## జెహెచ్‌పిఎస్‌కు ట్రైల్ బ్లేజర్ అవార్డు

**జూబ్లీహిల్స్, డిసెంబరు 13, ప్రభాతవార్త :** జూబ్లీహిల్స్‌లోని జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్(జెహెచ్‌పీఎస్)కు ప్రతిష్టాత్మకమైన ట్రైల్ బ్లేజర్ అవార్డు దక్కింది. హైటెక్స్‌లో జరిగిన ఈటీ టెక్ఎక్స్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ రిసోర్సెస్ ఎక్స్‌పో-2025 ఆరో ఎడిషన్‌లో భాగంగా ఈ అవార్డు దక్కింది. 2025-2026 సంత్సరానికిగాను ఈ అవార్డును అందించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ కాంచనవల్లి తెలిపారు. అకాడమిక్, మౌలికసదుపాయల శ్రేష్టతలో మార్గదర్శక సంస్థగా ఈ అవార్డును అందించారన్నారు. తెలంగాణాలోని టాప్ 20 సీబీఎస్‌ఈ పాఠశాలల్లో ప్రత్యేకమైన స్థానాన్ని దక్కించుకున్నట్లు వివరించారు. సాంకేతికతను అనుసంధానించడానికి, సంపూర్ణ అభివృద్ధిని పెంపొందించడానికి, ఉన్నత విద్యాప్రమాణాలు కొనసాగించడానికి తాము నిబద్ధతతో ఉన్నామన్నారు.




అవార్డును అందుకుంటున్న జేహెచ్‌పీఎస్ పాఠశాల ప్రతినిధులు



రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న జె.బి.రాజు

## సదాలక్ష్మి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

**సైఫాబాద్, డిసెంబరు 13 ప్రభాతవార్త :** తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమ నాయకురాలు, పేద,దళితుల సంక్షేమానికి కృషి చేసిన ధీర వనిత, మాజీ మంత్రి టి.ఎస్.సదాలక్ష్మి విగ్రహాన్ని ప్రతిష్టించాలని పలువురు వక్తలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రిలే నిరాహార దీక్షతోపాటు ఆమరణ నిరాహారదీక్ష చేయడానికి సిద్దమేనని శనివారం బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు హెచ్చరించారు. రౌండ్ టేబుల్ సమావేశంలో దళిత సేన జాతీయ అధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్టు జె.బి.రాజు, బిజెపి నేతలు చింతా సాంబమూర్తి, డాక్టర్ వంశీతిలక్, ప్రముఖ గాయకుడు మాస్టార్జీ, బహుజన లెఫ్ట్‌ఫ్రంట్ ఛైర్మన్ నల్లా సూర్య ప్రకాష్‌రావు, కార్మికనేత గొల్లపల్లి దయానందరావు పాల్గొన్నారు. ప్రతి ఏడాది సదాలక్ష్మి జయంతి, వర్ధంతిలను ప్రభుత్వమే నిర్వహించాలని, ఆమె పేరుమీద ప్రముఖు లకు అవార్డులను ప్రదానం చేయాలని ఏదైనా విశ్వ విద్యాలయంకు ఆమె పేరు పెట్టాలని వారు డిమాండ్ చేశారు. సదాలక్ష్మి కాలం చేసి 21 సంవత్సరాలు గడిచిందని, ఇంతవరకు ఆమె విగ్రహన్ని ఏర్పాటు చేయడానికి వస్తున్న ఆటంకాలు ఎంటిని వారు ప్రశ్నించారు. విగ్రహం ఏర్పాటుకు సిఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చి ఏడాది గడిచిందని, కాని అమలు జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలో సిఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క్‌లకు వినతిపత్రాలను సమర్పి స్తామని వారు తెలిపారు. సమావేశంలో గంటా సత్యనారాయణరెడ్డి, చక్రపాణి, తదితరులు పాల్గొనా ్నరు.

## మెరుగైన వైద్యానికి పతాంజలి వెల్‌నెస్ సెంటర్

**కంటోన్మెంట్, డిసెంబరు 13 ప్రభాతవార్త:** కిడ్నీ, దయాబెటిక్, గుండె జబ్బుల వంటి వివిధ రోగాల నివారణకు అయుర్వేదిక్ మెడిసిన్‌తో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని పతాంజలి వెల్‌నెస్ సెంటర్ నిర్వాహకులు డాక్టర్ గుప్త తెలిపారు.శనివారం బోయిన్‌పల్లిలోని అయ్యప్ప సొసైటీలోని సెంటర్‌లోని కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా బోయిన్‌పల్లి పతంజలి వెల్‌నెస్‌సెంటర్‌లో ఆయుర్వేదిక్ డైట్, యోగా వంటి వైద్య సేవలతో సర్వరోగాలను నయం చేస్తున్నామన్నారు. కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న 90 శాతం రోగులకు 2 నెలల వ్యవధిలోనే రోగం నయం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల వైద్యనిపుణులు డాక్టర్ లక్ష్మి పూర్ణిమ,డాక్టర్ మానస, జీవన్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ కిట్ల అందజేత..

**కూకట్‌పల్లి, డిసెంబరు 13, ప్రభాతవార్త :** కూకట్‌పల్లి నియోజకవర్గం రాందేవ్ రావు హాస్పిటల్ వార్షికోత్సవం సందర్భంగా హాస్పిటల్ స్టాఫ్ మధ్య నిర్వహించే ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్ మ్యాచ్ కోసం క్రికెట్ కిట్లను హాస్పిటల్ సిబ్బందికి టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ చేతుల మీదుగా అందజేశారు. హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ కె. కమలాకర్, హాస్పిటల్ సీఈవో డాక్టర్ ఎన్. యోబు వారి సిబ్బందికి శనివారం బండి రమేష్ అందజేశారు. కార్యక్రమంలో గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, గాదె శివచౌదరి, పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు నచ్చడం వల్లే చేరికలు

**కెపిహెచ్‌బి కాలనీ, డిసెంబరు 13, ప్రభాతవార్త :** రేవంత్‌రెడ్డి సర్కార్ సంక్షేమ పథకాలు నచ్చుడంవల్లే కాంగ్రెస్ పార్టీలో పలువులు చేరుతున్నారని కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గం భరత్‌నగర్ కాలనీ నుంచి వివిధ స్వచ్ఛంద సంస్థల వారు ఏబ్లాక్ అధ్యక్షుడు డాక్టర్ పి.నాగిరెడ్డి ఆధ్వర్యంలో బండి రమేష్ సమక్షంలో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారిని బండి రమేష్ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. జి.బిక్షపతి గౌడ్, నరేందర్‌బాబు, సత్యనారాయణ, మధు, వెంకటేష్ తదితరులు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకొని సిఎం రేవంత్‌రెడ్డి ప్రజాపాలన బాగుందని వారు ప్రవేశ పెట్టిన పథకాలు చాలా బాగున్నాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ లక్మయ్య, డివిజన్ అధ్యక్షుడు కె.రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ మద్దూరి రాము, పార్టీ భరత్‌నగర్ కాలనీ అధ్యక్షుడు మామిల్ల వెంకటేష్‌యాదవ్, జనరల్ సెక్రెటరీ నరేష్‌కుమార్, నాగేశ్వర్‌రావు, కెఎస్ఎన్ మూర్తి, వెంకటపతిరాజు, నవాబ్ సాబ్, సంతోష్ కుమార్, శ్రీనివాస్, ఎన్ఎస్‌యుఐ కిట్టు తదితరులు పాల్గొన్నారు.



కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న బండి రమేష్

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, HYDERABAD AT: RED HILLS, HYDERABAD
DISPUTE NO HDO48 OF 2025
BETWEEN:
M/s. NORTH EAST CHIT FUND SERVICES PRIVATE LIMITED., SECUNDERABAD Rep.by its FORE-MAN/MANAGER ....DISPUTANT
VERSUS
Mrs.LAKSHMI SANIKOMMU & 6 Others ...OPPONENTS
To,
1. Mrs. Lakshmi Sanikommu, D/o SANIKOMMU Tirupathi Reddy, R/o 7-2-1669, Utopia E-6-02, Casa Paradiso, Lodha, Sanathnagar-500 018
2. Mr.Sunkara Srinivas, R/o 8-1-212/348/8MS/402, Malikas Serinity, Pragathi Colony, Mailardevapally, Hyderabad 500 030.
3. Mr.Duliphala Nandakishore, R/o Flat No.708, Block A', RV Panchayajanya, CMC Enclave, Near Pearl Village, Hyderabad 500 032.
4. Mr. Pandikonda Yadi Raj, R/o 3-2-421 & 422, Chappal Bazar, Hyderabad 500027.
5. Mr. Pandikonda Srinivas, R/o 3-2-421 & 422, Chappal Bazar, Hyderabad 500027
6. Mr.Choudam Srilatha, R/o 3-106/13/10/11, Road No.1, Vinayaka Nagar Colony, Medchal - 500 092.
7.Mr.Maddela Padma Rao Samuel, R/o 12-8-440, P.No.B-2, Krupa Apartments, Mettugudda, Hyderabad-500017. .....OPPONENTS
Whereas the above named Disputant has made an application for reference of Please take notice that the above Dispute is filed against you for recovery of Rs. 47,10,370/-and the same is posted to 27-12-2025 for your appearance before the Office of Deputy Registrar of Chits/Arbitrator, HYDERABAD. at Red Hills, Hyderabad. at between 11.00 to 02.00 Noon. If you fail to attend, the matter will be heard and decided ex-parte.
(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, R.R.DIST)
Sd/- (K.VIJAYENDER REDDY)
ADVOCATE
#6-2-2/1, KLR Complex, Near Kanaka Durga Temple, Sri Bhagyalaxmi Colony, O.U.Colony, Manikonda, R.R.Dist. Hyderabad-500 089 T.S. 9490234432
COUNSEL FOR DISPUTANT

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, HYDERABAD AT: RED HILLS, HYDERABAD
DISPUTE NO 750 OF 2024
BETWEEN:
M/s. NORTH EAST CHIT FUND SERVICES PRIVATE LIMITED., SECUNDERABAD Rep.by its FORE-MAN/MANAGER ....DISPUTANT
VERSUS
Mudigonda Srinivasv7 Others ...OPPONENTS
To,
1. Mr. Mudigonda Srinivas, S/o M.Gopala Krishna Murthy, R/o 10-72/2, 2nd Floor, Sowbhagyanagar, Opp: IDPL Colony, Medchal, Telangana 500 311 Mobile No.9246248181)
2. Mr. Kamble Satyanarayana, S/o Kamble Ambaji, R/o 2-8-89, Gandhi Nagar, Narayanpet, Telangana 500 183 (Mobile No.9493693522)
3. Mr.Rangineni Dharmendar Rao S/o R.Raghavender Rao, R/o 7-259/2, Plot No.2, Shri Shakti Nagar Colony, Near TKR Kaman, Meerpet, Hyderabad, Telangana-500097 Mobile No.8639323480)
4. Mr.Tekula Sekhar Reddy, Tekula Narasimha Reddy, R/o 2-62/SJP/2, Flat No.G-3, Sri Jaya PRIME Apartment, Madhura Nagar, Nizampet, Medchal, Telangana 500 090 (Mobile No.6309534104)
5. Beecharaju Srinivas Reddy, S/o B.Jairam Reddy, R/o Quarter No.A-10/2, New Type, ESI Staff Quarters, Beside ESI Hospital, SR. Nagar, Hyderabad, Telangana-500 038 (Mobile No.9381937409) .....OPPONENTS
Whereas the above named Disputant has made an application for reference of Please take notice that the above Dispute is filed against you for recovery of Rs. 10,73,126/-and the same is posted to 27-12-2025 for your appearance before the Office of Deputy Registrar of Chits/Arbitrator, HYDERABAD. at Red Hills, Hyderabad, at between 11.00 to 02.00 Noon. If you fail to attend, the matter will be heard and decided ex-parte.
(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, R.R.DIST)
Sd/- (K.VIJAYENDER REDDY)
ADVOCATE
#6-2-2/1, KLR Complex, Near Kanaka Durga Temple, Sri Bhagyalaxmi Colony, O.U.Colony, Manikonda, R.R.Dist. Hyderabad-500 089 T.S. 9490234432
COUNSEL FOR DISPUTANT

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, HYDERABAD AT: RED HILLS, HYDERABAD
DISPUTE NO 312 OF 2024
BETWEEN:
M/s. NORTH EAST CHIT FUND SERVICES PRIVATE LIMITED., SECUNDERABAD Rep.by its FORE-MAN/MANAGER ....DISPUTANT
VERSUS
Syed Naseeruddin & Others ...OPPONENTS
To,
1. Mr.Syed Naseeruddin, S/o Syed Azeemuddin, R/o H.No.22-3-549/1, Hari Bowli, Shali banda, Hyderbad - 500 001 (Mobile No.8886204123)
2. Mr.Mohd. Rahmath Ali, S/o Mohd. Dawood Ali, R/o Plot No.30, Quba Masid, CPNR Colony, Green City Road, Balapur, Hyderabad 500 005 (Mobile No.9581822985)
3. Mr.Mirza Wasif Baig, S/o Miza Anwar Baig, R/o H.No.22-4-604/605, Alija Kotla, Charminar, Hyderabad-500 065 (Mobile No.9908513852)
4. Mr.Mohd. Ali Ahmed, S/o Mohd.Masoor, R/o H.No.8-59/1, Shaheen Nagar, Pahadi Shareef, Hyderabad 500 034 (Mobile No.9666382117) ...OPPONENTS
Whereas the above named Disputant has made an application for reference of Please take notice that the above Dispute is filed against you for recovery of Rs. 3,74,550/-and the same is posted to 27-12-2025 for your appearance before the Office of Deputy Registrar of Chits/Arbitrator, HYDERABAD. at Red Hills, Hyderabad. at between 11.00 to 02.00 Noon. If you fail to attend, the matter will be heard and decided ex-parte.
(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, R.R.DIST)
Sd/- (K.VIJAYENDER REDDY)
ADVOCATE
#6-2-2/1, KLR Complex, Near Kanaka Durga Temple, Sri Bhagyalaxmi Colony, O.U.Colony, Manikonda, R.R.Dist. Hyderabad-500 089 T.S. 9490234432
COUNSEL FOR DISPUTANT

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, HYDERABAD AT: RED HILLS, HYDERABAD
DISPUTE NO 734 OF 2024
BETWEEN:
M/s. NORTH EAST CHIT FUND SERVICES PRIVATE LIMITED., SECUNDERABAD Rep.by its FOR MAN/MANAGER ..DISPUTANT
VERSUS
Mr. Mudigonda Srinivas & Others ...OPPONENTS
To,
1. Mr. Mudigonda Srinivas, S/o M.Gopala Krishna Murthy, R/o 10-72/2, 2nd Floor, Sowbhagyanagar, Opp: IDPL Colony, Medchal, Telangana 500 311 Mobile No.9246248181)
2. Mr. Rangineni Dharmendar Rao S/o R.Raghavender Rao, R/o 7-259/2, Plot No.2, Shri Shakti Nagar Colony, Near TKR Kaman, Meerpet, Hyderabad, Telangana-500097 Mobile No.8639323480)
3. Mr.Nagavally Pavan Kumar, S/o N.Yadagiri, R/o 12-26/5, Road No.5, Kodhandaram Nagar, Lane No.7, Dilksukhnagar, Hyderabad, Telangana 500 060 (Mobile No.7601008573)
4. Mr. Kumpatla Kranthi Kumar S/o K.Raja Rao, R/O 1-75/5/79/12/1, Sai Bhavani Nagar Colony, Near Ayyappa Temple, Boduppal, Hyderabad, Telangana 500131 (Mobile No.7780139004). ....OPPONENTS
Whereas the above named Disputant has made an application for reference of Please take notice that the above Dispute is filed against you for recovery of Rs. 6,84,314/-and the same is posted to 27-12-2025 for your appearance before the Office of Deputy Registrar of Chits/Arbitrator, HYDERABAD. at Red Hills, Hyderabad. at between 11.00 to 02.00 Noon. If you fail to attend, the matter will be heard and decided ex-parte.
(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, R.R.DIST)
Sd/- (K.VIJAYENDER REDDY)
ADVOCATE
#6-2-2/1, KLR Complex, Near Kanaka Durga Temple, Sri Bhagyalaxmi Colony, O.U.Colony, Manikonda, R.R.Dist. Hyderabad-500 089 T.S. 9490234432
COUNSEL FOR DISPUTANT

## భక్తి-సాహిత్య స్రవంతులతో సంస్కృతి పరిరక్షణ
### - ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**నేరెడ్ మెట్, డిసెంబర్ 13:ప్రభాతవార్త:** తెలుగు సంస్కృతి, సాహిత్య విలువలను సామాన్య ప్రజలకు చేరవేయడంలో ఇలాంటి భక్తి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం గౌతమ్‌నగర్ డివిజన్‌లోని శ్రీలక్ష్మీ సాయి గార్డెన్స్‌లో నిర్వహించిన ఘంటసాల వారి పాట – చాగంటి వారి మాట" భక్తి కార్యక్రమంనకు ముఖ్య అతిధి గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన చాగంటి కోటేశ్వరరావు గారి వేద ప్రవచనాలను శ్రద్ధగా ఆలకిస్తూ, . ఘంటసాల వెంకటేశ్వరరావు భక్తి గీతాల మహాత్మ్యాన్ని స్మరించుకుంటూ, భక్తి-సంగీతం-సాహిత్యం కలసిన ఆధ్యాత్మిక ప్రవాహం సమాజాన్ని సానుకూల దిశగా నడిపిస్తుందని పేర్కొన్నారు. భక్తి గీతాలు, వేద ప్రవచనాల సమ్మేళనంగా సాగిన ఈ కార్యక్రమం భక్తులను ఆధ్యాత్మికానందంతో ముంచెత్తుతూ విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామ్‌చందర్ రావు, స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్, మాజీ కార్పొరేటర్ జగదీశ్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు, భక్తులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఈనెల 16వ తేదీ నుంచి హరిహర క్షేత్రంలో ధనుర్మాస ఉత్సవాలు : చైర్మన్ సూగూరు రమేష్

**మలక్ పేట ,డిసెంబర్ 13, ప్రభాతవార్త :** మలక్ పేట పల్టన్ లోని శ్రీ హరిహర క్షేత్రంలో ఈనెల 16వ తేదీ మంగళవారం నుంచి ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభం అవుతాయని దేవాలయం చైర్మన్ సూగూరు రమేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధనుర్మాస ఉత్సవాలు జనవరి 13వ తేదీ మంగళవారం వరకు కొనసాగుతాయని తెలిపారు. ధనుర్మాసాన్ని పురస్కరించుకుని ప్రతిరోజు ఉదయం 6:30 నుంచి ఆరాధన అలంకారము, ధనుర్మాస అర్చనలు, నివేదన, ఉదయం 7 గంటలకు తిరుప్పావై ప్రబంధ సేవా కాలము, మంగళ శాసనము, పాసుర విన్నపము, తీర్థ ప్రసాద గోష్టి తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు వివరించారు. అదేవిధంగా డిసెంబర్ 30వ తేదీ మంగళవారం శ్రీ వైకుంఠ ఏకాదశి పురస్కరించుకుని ఉదయం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి అభిషేకము, వైకుంఠ ద్వార దర్శనము, జనవరి 11వ తేదీ ఉదయం ధర్మ కుడారై పాశురం, గోదాదేవికి నిరాటోత్సవం ,108 గంగాళాలతో అక్కార వడిశాల్ ప్రసాద నివేదన కార్యక్రమం, 14వ తేదీన శ్రీ గోదా కళ్యాణం తదితర పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవో జోషి మార్తాండ రావు, దేవాలయం అర్చకులు మంగళగిరి శ్రీనివాసాచార్యులు, కాసుల చంద్రశేఖర శర్మ, దేవాలయ సభ్యులు శెట్టి విజయకుమార్, సరాఫ్ శ్రీహరి, వనం సత్యేందర్, రొడ్డ రమేష్, రేణు అగర్వాల్, పారిజాతా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఓల్డ్ మలక్ పేట డివిజన్‌ను శ్రీపురం కాలనీ డివిజన్‌గా మార్చాలి: కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి



మలక్‌పేట సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న బొక్క మధుసూదన్ రెడ్డి నందది సురేందర్ రెడ్డి తదితరులు

**మలక్ పేట, డిసెంబర్ 13, ప్రభాతవార్త:** ఓల్డ్ మలక్ పేట డివిజన్ ను శ్రీపురం కాలనీ డివిజన్ గా మార్చాలని మూసారాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్య లక్ష్మి, భాగ్యనగర్ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి బొక్క మధుసూదన్ రెడ్డిలు పేర్కొన్నారు. ఈ మేరకు మలక్ పేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి మలక్ పేట నియోజకవర్గంలో ని డివిజన్ల పునర్విభజన అభ్యంతరాల గురించి వినతి పత్రాన్ని పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డివిజన్ల పునర్విభజనలో భాగంగా ఓల్డ్ మలక్ పేట్ డివిజన్ ను శ్రీపురం కాలనీ డివిజన్ గా పేరు మార్చాలని కోరారు. అదేవిధంగా గతంలో మాదిరిగా పాత సలీం నగర్ డివిజన్ పరిధి ఏ విధంగా ఉందో అదే ప్రాంతాన్ని కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నందది సురేందర్ రెడ్డి, గౌర దేవేందర్, సురేందర్, కృష్ణారెడ్డి ,రమేష్ రెడ్డి, వేణుగోపాల్, కొప్పుల దినేష్ పాల్గొన్నారు.

## డ్రోన్లు-అత్యాధునిక పరికరాలతో పటిష్ట బందోబస్తు : సీపీ సుధీర్ కుమార్



**నేరేడ్‌మెట్, రాచకొండ కమిషనరేట్ డిసెంబర్ 13, ప్రభాతవార్త:** రాచకొండ పోలీస్ కమిషనర్ మొత్తం బందోబస్తును కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ నుంచి ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తున్నారు. లైవ్ డ్రోన్ నిఘా ద్వారా క్షేత్రస్థాయి అధికారులకు తక్షణ సూచనలు ఇస్తూ, జనసంచారం అధికంగా ఉన్న ప్రాంతాలు, సున్నిత ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. డ్రోన్ల నుంచి అందుతున్న ప్రత్యక్ష దృశ్యాల ఆధారంగా రద్దీ నియంత్రణ, ప్రజల సురక్షిత గమనం కోసం మైదానంలో ఉన్న సిబ్బందికి వెంటనే ఆదేశాలు జారీ చేస్తున్నారు. ఉప్పల్ స్టేడియంలో ఏర్పాటు చేసిన ఆధునిక సాంకేతిక ఫ్యూజన్ సెంటర్ 24 గంటలూ పనిచేస్తూ జన సమూహాల కదలికలు, ప్రవేశ-నిష్క్రమణ మార్గాలు, సున్నిత ప్రాంతాలను పర్యవేక్షిస్తోంది. డ్రోన్ ఫీడ్స్‌తో పాటు మొత్తం 375 సీసీ కెమెరాల లైవ్ దృశ్యాలను నిరంతరం విశ్లేషించి, అవసరమైన సమాచారాన్ని సంబంధిత సెక్టార్, ఫీల్డ్ అధికారులకు చేరవేసి సమర్థవంతమైన బందోబస్తు నిర్వహణకు ఉపయోగిస్తున్నారు.

## ఉప్పల్ మినీ శిల్పారామంలో ఆకట్టుకున్న ప్రదర్శనలు



ఉప్పల్ మినీ శిల్పారామంలో కూచిపూడి నాట్య ప్రదర్శనలు ఇస్తున్న కళాకారులు దృశ్యం.

**ఉప్పల్, డిసెంబరు 13 ప్రభాతవార్త :** ఉప్పల్ మినీ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం చంద్రతాప సహా రాయ్ శిష్య బృందం ఆధ్వర్యంలో కథక్ నృత్య ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సరస్వతి వందన, శివ వందన, ధమార్ తాల్ , దాద్రా తాల్ , రూపక తాల్ , ఝూప తాల్ , తీన్తాల్, గంగ అవతరణ్, తదితర అంశాలను కళాకారులు ఆరాధ్య, అరుణ, చరుష, కేవిస్వీ, రైనా, కాశ్వీ, బ్రహ్మిని, మెహెక్, హర్షిక, నవ్య, సరయు, విష్ణుప్రియ, పరిశ మొదలైనవారు ప్రదర్శించి మెప్పించారు. శనివారం సెలవు దినం కావడంతో సందర్శకుల నుంచి మంచి స్పందన ఉందని తెలిపారు.

## విద్యార్థులు సంస్కృతి సంప్రదాయాలపై అవగాహన పెంపొందించుకోవాలి : పులివర్తి కృష్ణమూర్తి

**మలక్ పేట , డిసెంబర్ 13, ప్రభాతవార్త:** విద్యార్థులు సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందించుకోవాలని రిటైర్డ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ డాక్టర్ పులివర్తి కృష్ణమూర్తి పేర్కొన్నారు. మూసారాంబాగ్ లో ని అవంతి డిగ్రీ, పీజీ కళాశాలలో నిర్వహించిన పరంపర2025 కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి కళాశాల ప్రిన్సిపాల్ అప్పారావు, తదితరులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశ సంస్కృతి, సంప్రదాయాలు ఎంతో గొప్పవని, విశిష్టమైనవని వివరించారు. కళాశాలలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడంతో విద్యార్థులకు పండుగలు, సంస్కృతి, సంప్రదాయాల గురించి అవగాహన ఏర్పడుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు పాఠ్యాంశాలను చదవడంతో పాటు మానవ సంబంధాలను పెంపొందించుకోవాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ అప్పారావు మాట్లాడుతూ ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసేందుకు నిపుణులైన అధ్యాపకులతో విద్యాబోధనను అందిస్తున్నామని అన్నారు. కళాశాలలో విద్యార్థుల కోసం అత్యాధునిక సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. విద్యా బోధన తో పాటు నైతిక విలువలను కూడా పెంపొందిస్తున్నామని, విద్యార్థులు క్రమశిక్షణను పాటిస్తూ తరగతులకు తప్పనిసరిగా హాజరవ్వాలని ఆయన సూచించారు. ఎంచుకున్న అంశాల్లో నైపుణ్యాన్ని పెంపొందించుకొని మంచి ఉద్యోగాలను పొందాలని అన్నారు. విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగేందుకు కమ్యూనికేషన్ స్కిల్స్ ను , సృజనాత్మకతను పెంపొందించుకోవాలని, సరికొత్త ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలని అన్నారు. ఆలోచనలను కార్యరూపంలో అమలుపరచాలని, కష్టపడే తత్వం ఉన్నవారు తప్పక ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని ఆయన పేర్కొన్నారు. అత్యుత్తమ అధ్యాపక బృందంతో ఆధునాతన పద్ధతిలో విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధిస్తున్నామని వివరించారు. ప్రతి విద్యార్థి పట్ల ప్రత్యేక దృష్టిని సారిస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతనంగా తీర్చడానికి పునాది వేస్తున్నామని తెలిపారు. విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తు కోసం ఆసక్తి ఉన్న రంగాలను ఎంచుకోవాలని సూచించారు. అదేవిధంగా కళాశాల విద్యార్థులు సాంప్రదాయక దుస్తులను ధరించడంతోపాటు వివిధ రకాల వేషధారణలతో అందరిని అలరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంక్రాంతి, రంజాన్, బతుకమ్మ, గణేష్ ఉత్సవాలు, బోనాల ఉత్సవాలు, క్రిస్మస్ తదితర పండుగల విశిష్టతలను తెలియజేస్తూ ప్రదర్శనలు ఇవ్వడంతో పాటు మహారాష్ట్ర, కేరళ, గుజరాత్ తదితర రాష్ట్రాల సంప్రదాయాల గురించి నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



అవంతి డిగ్రీ, పీజీ కళాశాలలో సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శిస్తున్న కళాశాల విద్యార్థులు

# డివిజన్ల పేర్లలో గందరగోళం

### - సవరణ చేయాలంటూ జిహెచ్ఎంసీకి కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి వినతి

**నేరెడ్ మెట్, డిసెంబర్ 13:ప్రభాతవార్త:** జిహెచ్ఎంసీ పరిధిలో ఇటీవల డివిజన్ల పునర్విభజనలో భాగంగా వినాయక్‌నగర్ డివిజన్ పేర్లలో గందరగోళం ఏర్పడిందని, వాటిని తక్షణమే సవరించాలని 137 వినాయక్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి జిహెచ్ఎంసీ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె వినతిపత్రంలో 137 వినాయక్‌నగర్ డివిజన్‌ను 185 సఫిల్‌గూడ, 187 వినాయక్‌నగర్ డివిజన్లుగా విభజించిన నేపథ్యంలో, కొత్తగా ఏర్పడిన 185 సఫిల్‌గూడ డివిజన్‌లో వినాయక్‌నగర్ బస్తీకి చెందిన ప్రధాన భాగం (ఏ, బి, సి, డి బ్లాక్‌లు/29, 30 బ్లాక్‌లు) చేర్చబడిందని ఆమె తెలిపారు. పది వేలకుపైగా జనాభా ఉన్న వినాయక్‌నగర్ బస్తీ సఫిల్‌గూడ డివిజన్‌లో ఉన్నప్పటికీ, ఆ డివిజన్‌లో సఫిల్‌గూడ అనే పేరుతో ఒక్క కాలనీ కూడా లేదని స్పష్టం చేశారు. సఫిల్‌గూడ అనే పేరు చారిత్రకంగా రైల్వే స్టేషన్ పరిధిలో మాత్రమే ఉన్నదని, ప్రస్తుతం ఆ ప్రాంతం మోలాలి డివిజన్ కింద ఓల్డ్ సఫిల్‌గూడగా ఉందని వివరించారు. అందువల్ల 185 సఫిల్‌గూడ డివిజన్‌ను 185 వినాయక్‌నగర్ డివిజన్‌గా పేరు మార్చాలని సూచించారు. అదేవిధంగా, 187 వినాయక్‌నగర్ డివిజన్‌లో వినాయక్‌నగర్ బస్తీ లేకపోవడంతో ఆ పేరుకు అర్థం లేదని పేర్కొన్నారు. ఈ డివిజన్‌లో ప్రధానంగా తూర్పు, పశ్చిమ, ఆగ్నేయ, నైరుతి కాకతీయనగర్ ప్రాంతాలు ఉన్నందున, 187 వినాయక్‌నగర్ డివిజన్‌ను 187 కాకతీయనగర్ డివిజన్‌గా పేరు మార్చడం సముచితమని ఆమె అభిప్రాయపడ్డారు.

డివిజన్ల పేర్ల విషయంలో ఏర్పడిన గందరగోళాన్ని నివారించేందుకు తమ సూచనలను పరిగణనలోకి తీసుకుని తగిన చర్యలు చేపట్టాలని కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి జిహెచ్ఎంసీ అధికారులను కోరారు.

## ఎల్.బి.నగర్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి : మధుయాష్కీ గౌడ్

**వనస్థలిపురం. డిసెంబర్.13.ప్రభాతవార్త** టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ శనివారం జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్ ని కలిశారు. వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి , పలువురు నాయకులతో కలిసి కమిషనర్ కి ఎల్బీనగర్ నియోజకవర్గ సమస్యలను వివరించారు. నియోజకవర్గంలోని పలు కాలనీలలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై చర్చించారు. వినతి పత్రం అందజేసి వాటిని నిధులు మంజూరు చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన కమిషనర్ వెంటనే వాటిని మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా నియోజకవర్గంలోని బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ తదితర ప్రాంతాలలో ఉన్న వి ఎల్ టీ టాక్స్ సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని కోరారు. జిహెచ్ఎంసి పునర్విభజన లో భాగంగా కొత్తగా ఏర్పాటు చేసిన డివిజన్లో ప్రజల నుంచి వస్తున్న అభ్యంతరాలను స్వీకరించి పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి గజ్జి భాస్కర్ యాదవ్ , హస్తినాపురం డివిజన్ అధ్యక్షులు శశిధర్ రెడ్డి , నాయకులు బొగ్గారపు శరత్ , భీమిడి రామకృష్ణారెడ్డి , గణేష్ రెడ్డి , శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.



జి.హెచ్.ఎం. సి. కమిషనర్ కు వినతిపత్రం అందజేస్తున్న మధుయాష్కీ గౌడ్,రాగుల

## బార్ కౌన్సిల్ ఆదాయ, వ్యయాలపై తక్షణమే శ్వేత పత్రాన్ని విడుదల చేయాలి

### : ప్రముఖ న్యాయవాది రాపోలు భాస్కర్

**సైదాబాద్, డిసెంబరు 13 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఆదాయ, వ్యయాలపై తక్షణమే శ్వేత పత్రాన్ని విడుదల చేయాలని ప్రముఖ న్యాయవాది రాపోలు భాస్కర్ కోరారు. సైదాబాద్‌లోని తన నివాసంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాకముందు వరకు బార్ కౌన్సిల్ ఆదాయ, వ్యయాలను అప్పటి ఛైర్మన్లు ప్రకటించే వారని, అయితే తెలంగాణా వచ్చిన తర్వాత మాత్రం ఆదాయ, వ్యయాలను ప్రకటించడం లేదని అన్నారు. బార్ కౌన్సిల్‌కు ఎన్నికలు జరపాలని, బార్ కౌన్సిల్ ఆదాయ, వ్యయాలను చెప్పాలని ప్రశ్నించినందుకు తనకు నోటీసులు ఇవ్వడం ప్రజాస్వామ్య దేశంలో తగదని, ఇచ్చిన నోటీసులను తక్షణమే వెనక్కి తీసుకోవాలని రాపోలు భాస్కర్ కోరారు. ఎనిమిది సంవత్సరాలుగా బార్ కౌన్సిల్‌కు ఎన్నికలు నిర్వహించకపోవడం అనైతికమని అన్నారు. ప్రశ్నించే గొంతుకల నోరు మూయించడానికి నోటీసులు ఇవ్వడం సరికాదన్నారు. వెంటనే బార్ కౌన్సిల్ సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేసి 2014 నుండి ఇప్పటి వరకు బార్ కౌన్సిల్ ఆదాయ, వ్యయాలను బహిర్గతం చేయాలని, బార్ కౌన్సిల్ ఛైర్మన్‌ను న్యాయవాది రాపోలు భాస్కర్ కోరారు. నోటీసులకు భయపడేది లేదని, బార్‌కౌన్సిల్ నిధులను దుర్వినియోగం చేసిన వారిని వదిలేది లేదని ఆయన స్పష్టం చేశారు.



విలేకరులతో మాట్లాడుతున్న న్యాయవాది రాపోలు భాస్కర్

# బడంగ్‌పేట్ న్యూ మాస్టర్ మైండ్స్‌లో కామర్స్ డే

**సరూర్‌నగర్, డిసెంబర్ 13 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్‌లోని న్యూ మాస్టర్ మైండ్స్ జూనియర్ కాలేజీలో శనివారం కామర్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. కామర్స్ ఒడిస్సీ–2025 పేరిట న్యూ మాస్టర్ మైండ్స్ జూనియర్ కాలేజీకి చెందిన కామర్స్ విభాగం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. విద్యార్థుల్లో వాణిజ్య విజ్ఞానాన్ని పెంపొందించే ఉద్దేశ్యంతో నిర్వహించిన కామర్స్ డే కార్యక్రమానికి మంచి స్పందన లభించింది. కార్యక్రమంలో భాగంగా బృందాలుగా విభజించిన విద్యార్థులతో కామర్స్, ఎకనామిక్స్, సివిక్స్ తదితర అంశాలపై అవగాహన కల్పించే ప్రదర్శనలు, చర్చలు, మాక్ అసెంబ్లీ నిర్వహించారు. ప్రజాస్వామ్య విధానాలపై అనుభవాత్మక అవగాహన కోసం మాక్ పార్లమెంట్, మాక్ అసెంబ్లీ, వాణిజ్య, ఆర్థిక అంశాలపై విజ్ఞాన పరీక్షల కోసం కామర్స్ క్విజ్‌లు, డిజిటల్ మార్పులపై విశ్లేషణ, నగదు రహిత లావాదేవీల విషయంలో ఇండియా ప్రభావం, క్రిప్టో కరెన్సీ ప్రభావం, ప్రపంచ యుద్ధాల నేపథ్యంలో భారత ఆర్థిక వ్యవస్థపై అంతర్జాతీయ ప్రభావం, జిఎస్టీ, చిన్న వ్యాపారాల, పన్నుల విధానాలపై అధ్యయనం తదితర అంశాలపై కాలేజీ యాజమాన్యం నిర్వహించిన అవగాహన కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ప్రతిష్టాత్మకంగా జరిగిన ఈ కార్యక్రమానికి హాజరైన ఐసిడబ్ల్యూఎఐ పరిశ్రమల నిపుణుడు కార్వాన్ లక్ష్మారెడ్డి విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ఛైర్మన్ డాక్టర్ జగన్మోహన్‌రావు, కార్యదర్శి డాక్టర్ రమావత్ పాండు, ప్రిన్సిపాళ్లు శ్రీనివాస్‌రెడ్డి, నవనీత, శ్రీధర్‌రెడ్డి (కామర్స్ విభాగాధిపతి), బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



కామర్స్ డేను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిస్తున్న పరిశ్రమల నిపుణుడు కార్వాన్ లక్ష్మారెడ్డి

## తమ్ముడపల్లి సర్పంచ్‌గా విజయం సాధించిన వెంకటేశ్‌కు సన్మానం

**సరూర్‌నగర్, డిసెంబర్ 13 ప్రభాతవార్త:** నల్గొండ జిల్లా మర్రిగూడ మండలం తమ్ముడపల్లి గ్రామ సర్పంచ్‌గా ఎన్నికల్లో ఘన విజయం సాధించిన మీర్‌పేట్ ప్రగతిహిల్స్‌కు చెందిన కమ్మిచిచ్చు వెంకటేశ్‌ను మీర్‌పేట్ మాజీ సర్పంచ్, మాజీ ఎంపిటిసి పల్లె పాండుగౌడ్ ఘనంగా సన్మానించారు. స్వగ్రామంలో మంచి పేరు ఉన్న వెంకటేశ్ తన ప్రత్యర్థిపై 175 ఓట్ల ఆధిక్యతతో విజయం సాధించారు. ఈ నేపథ్యంలో తమ్ముడపల్లికి పాండుగౌడ్ ఆధ్వర్యంలో తరలివెళ్లిన మీర్‌పేట్, అల్మాస్‌గూడ నాయకులు వెంకటేశ్‌ను శాలువాతో సన్మానించి స్వీట్లు తినిపించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు, భాగ్యనగర్ సొసైటీ మాజీ డైరెక్టర్ కుంచ నాగేందర్‌గౌడ్, రామిడి బుచ్చిరెడ్డి, పెండ్యాల సత్యనారాయణ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



తమ్ముడపల్లి సర్పంచ్‌గా ఎన్నికైన కమ్మిచిచ్చు వెంకటేశ్‌ను సన్మానిస్తున్న మీర్‌పేట్ మాజీ సర్పంచ్ పల్లె పాండుగౌడ్

## హయత్ నగర్ తట్టి అన్నారం నక్ష రోడ్డు పునరుద్ధరణకు కృషి

**హయత్ నగర్, డిసెంబర్ 13 ప్రభాతవార్త:** హయత్ నగర్ జాతీయ రహదారిపై పోలీస్ స్టేషన్ పక్కనుండి తట్టి అన్నారం వైపు ఉన్న పాత నక్ష రోడ్డును పునరుద్ధరణ చేసేందుకు చర్యలు తీసుకుంటామని మన్సూరా బాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహా రెడ్డి అన్నారు. శుక్రవారం సదరు ప్రాంతాన్ని ఆయా కాలనీ ప్రతినిధులతో పరిశీలించిన కార్పొరేటర్ మాట్లాడుతూ... గతంలో మంజూరైన సీసీ రోడ్డు పలు కారణాలతో నిలిచి పోయింద న్నారు. కాలనీ సంక్షేమ సంఘ ప్రతినిధులతో కలిసి భూయజ మానులను ఒప్పించడంతో రోడ్డు పునరుద్ధరణ పనులకు అడ్డు తొలగినట్లయిందన్నారు. ఈ రోడ్డు పునరుద్ధరణతో తట్టిఅన్నారం నుండి బొమ్మలగుడి మీదుగా సుమారు 20 నుండి 30 కాలనీ వాసులు సులువుగా జాతీయ రహదారి, కుంట్లూర్ రోడ్డుకు చేరుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు ఒకే తాటిపైకి వచ్చి భూ యజమానులను ఒప్పించడం సంతోష దాయక మన్నారు. కార్యక్రమంలో భూ యజమానులు కందాల మోహన్ రెడ్డి, ఆయా కాలనీల ప్రతినిధులు పాల్గొన్నారు

## సరస్వతినగర్ డిబిజన్ ఏర్పాటును స్వాగతిస్తున్నాం : మోతిలాల్ నాయక్



విలేకరులతో మాట్లాడుతున్న మోతిలాల్ నాయక్

**సైదాబాద్, డిసెంబరు 13 ప్రభాతవార్త:** నూతనంగా సరస్వతినగర్ డిబిజన్ ఏర్పాటును స్వాగతిస్తున్నామని సేవాలాల్ బంజారా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కొర్ర మోతిలాల్ నాయక్ అన్నారు. సింగరేణి కాలనీలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ చిన్న డివిజన్ల ఏర్పాటు వల్ల ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుందని, అభివృద్ధి వేగవంతం అవుతుందని, ప్రజా సమస్యలు త్వరగా పరిష్కారం అవుతాయని అన్నారు. నూతనంగా ఏర్పాటు కానున్న సరస్వతినగర్ డివిజన్‌లోని బస్తీలు, మురికివాడలు, కాలనీల సమగ్ర అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి తాను కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ బంజార సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సక్రి బాయి, రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగు నాయక్, రాష్ట్ర కార్యదర్శి సాయి కుమార్ నాయక్ పాటు సింగరేణి కాలనీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



సిసి రోడ్డు పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్ శ్వేత మధుకర్‌రెడ్డి

**సైదాబాద్, డిసెంబరు 13 ప్రభాతవార్త:** ఐఎస్ సదన్ డివిజన్‌లోని కృష్ణానగర్ కాలనీ నుండి బాలాజి కాలనీ వరకు రూ.13.77 లక్షల వ్యయంతో చేపడుతున్న సిసి రోడ్డు పనులను కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్వేత మాట్లాడుతూ డివిజన్‌లోని అన్ని కాలనీలు, బస్తీలలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు జంగం మధుకర్‌రెడ్డి, కాలనీవాసులు జైపాల్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, శ్రీను, మల్లేష్, సునీల్, దానయ్య, రాజేష్, విక్రమ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**ప్రెస్ కాలనీలో..**

ప్రెస్ కాలనీలో రూ.20.90 లక్షల వ్యయంతో చేపడుతున్న సిసి రోడ్డు పనులను కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దేవేందర్‌రెడ్డి, శంకరాచారి, విజయ్ కుమార్, జీతేందర్‌రెడ్డి, సంపత్ కుమార్, సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చిలుకానగర్ డివిజన్‌కు నిధులు కేటాయించండి : బన్నాల ప్రవీణ్

**ఉప్పల్, డిసెంబరు 13 ప్రభాతవార్త :** చిల్కానగర్ డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయించాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ శనివారం ఎల్బినగర్ జోనల్ కమిషనర్ హేమంత్ పాటిల్‌ను కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో డివిజన్ పరిధిలోని పెండింగ్‌లో ఉన్న పనులకు నిధులు కేటాయించాలని కోరినట్లు తెలిపారు. చిలుకానగర్ శివాలయం వద్ద సిసి రోడ్లు, డ్రైనేజీ, మైసమ్మ ఆలయం వద్ద సిసి రోడ్డు, ప్రశాంతినగర్ కాలనీలో సిసి రోడ్లు, కల్యాణపురి వద్ద సిసి రోడ్డు, బీరప్పగడ్డ వద్ద సిసి రోడ్డు, అజ్మత్‌నగర్ కాలనీ, అంబేద్కర్‌నగర్, బీరప్పగడ్డ తదితర ప్రాంతాల్లో సిసి రోడ్లు నిర్మించేందుకు నిధులు కేటాయించాలని కోరారు. మల్లికార్జుననగర్ వద్ద కమ్యూనిటిహాల్ కేటాయించాలని కోరినట్లు తెలిపారు. దీనిపై జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.



జోనల్ కమిషనర్ హేమంత్‌పాటిల్‌కు వినతి పత్రం అందజేస్తున్న బిఆర్ఎస్ నేత బన్నాల ప్రవీణ్ తదితరులు

## పాత ఉప్పల్‌లో సిసి రోడ్డు పనులు : రజిత పరమేశ్వర్‌రెడ్డి



పాత ఉప్పల్‌లో పర్యటించి సిసి రోడ్డు పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ ఎం.రజిత పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

**ఉప్పల్, డిసెంబరు 13 ప్రభాతవార్త :** పాత ఉప్పల్‌లో రూ.60లక్షల వ్యయంతో సిసి రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నామని స్థానిక కార్పొరేటర్ మందముల రజిత రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మందముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం పాత ఉప్పల్‌లో చేపడుతున్న సిసి రోడ్డు పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ కాలనీలో ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పాత ఉప్పల్ భరత్‌నగర్ మాల్ మైసమ్మ ఆలయం వద్ద జరుగుతున్న పనులు పరిశీలించి వెంటనే పూర్తి చేయాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు పోగుల నరసింహారెడ్డి, పోగుల సత్తిరెడ్డి, మహంకాళి రాజు, సల్ల ప్రభాకర్‌రెడ్డి, ఈగ శ్రీధర్, రంగుల శేఖర్, కాయల సుధాకర్, కాయల యాదయ్య, తైసీన్, బచ్చరాము, తోట రాంచందర్, గణేష్, శ్రీకాంత్, శ్రీధర్‌రెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో పలువురికి చేరిక : పరమేశ్వర్‌రెడ్డి



కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ఎం.పరమేశ్వర్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరుతున్న దూదేకుల సంఘం నేతలు

**ఉప్పల్, డిసెంబరు 13 ప్రభాతవార్త :** ఉప్పల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు న్యాయం జరుగుతుందని, పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలను చూసి పలువురు పార్టీలో చేరేందుకు ముందుకు వస్తున్నారని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఉప్పల్ నూర్ భాషా దూదేకుల సంఘం నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఆయన పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ఎం.పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి తగు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఉప్పల్‌కు చెందిన దూదేకుల సంఘం నేతలు అల్లా భాషా, జానయ్య, నాయప్ప రసూల్, రామ్ రెడ్డి, నడిపి రోశయ్య, కాసిం వలీ,నాగూర్ భాషా, పీరంభి ,శిరయ్య, సిద్ధయ్య, నడిపి సిద్దయ్య, హుస్సేన్,చిన్న మోలయ్య, రోశయ్య, నాయబ్ రసూల్, పెద్ద సిద్దయ్య, చింతలయ్య, కాసిం, సిద్దయ్య, పెద్ద పీరయ్య, మల్లికార్జున్, చిన్న పీరయ్య, పకీరయ్య, రాజమయ్య, చిన్న మౌలానా, భవాని ,రాజు,శ్రీనివాసులు తదితరులు పార్టీలో చేరారు. కార్యక్రమంలో పలువురు పార్టీ నేతలు పాల్గొన్నారు.